

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
కృష్ణా జిల్లా వార్తలు
శనివారం 27 సెప్టెంబరు 2025



నేటి అలంకారం లలితా త్రిపుర సుందరీ దేవి





ఓవైపు కళకళలాడుతున్న ఇంద్రగిరి.. ఇంకోవైపు కిటకిటలాడుతున్న భక్తసిరి.. దసరా శరన్నవరాత్రులను మరింత శోభాయమానం చేశాయి. సిరుల మాలక్ష్మి శ్రీమహాలక్ష్మిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ సుందర స్వరూపాన్ని చూసేందుకు శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా, వినాయకుడి గుడి వరకు క్యూలైన్లు కిటకిటలాడుతూ కనిపించాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగగా, ఎక్కడా ఆగకుండా కదలడంతో దర్శనానికి పెద్దగా ఇబ్బందులు ఎదురుకాలేదు. సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సవాల వైభవాన్ని చాటగా, ఆదిదంపతుల నగరోత్సవం నయనానందకరమై భక్తులను ఆధ్యాత్మిక తన్మయత్వంలో ముంచెత్తింది.



ఓంకార హారతి
నాగ హారతి
హారతి
నక్షత్ర హారతి
సింహ హారతి
కుంభ హారతి

భక్తసిరి

ఇంద్రకీలాద్రిపై కొనసాగుతున్న భక్తుల తాకిడి

మహాలక్ష్మీదేవి దర్శనానికి భారీగా రాక

- శుక్రవారం కావడంతో పోటెత్తిన భక్తులు
- నేటి నుంచి రద్దీ మరింత పెరిగే అవకాశం



అపర కాళికగా కళాకారిణి



నగరోత్సవంలో ఆదిదంపతులు



గవర్నర్ నజీర్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఈవో శీనానాయక్, కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు

కనకదుర్గానగర్‌లో భక్తుల కోలాహలం



విజయవాడ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రి భక్తులతో నిండుగా కనిపించింది. శుక్రవారం వినాయకుడి ఆలయం నుంచి ప్రధానాలయం వరకు క్యూలు భక్తులతో నిండిపోయాయి. శ్రీమహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మను చూసేందుకు భారీగా భక్తజనం తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు క్యూలు కిటకిటలాడుతూనే ఉన్నాయి. రాత్రి 7 గంటల సమయానికి 80 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. 20 వేల మంది వరకు అన్నప్రసాదం స్వీకరించారు. దర్శనానికి 2 గంటల వరకు సమయం పట్టింది. కాగా, శనివారం దుర్గమ్మ శ్రీలలితా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనుండగా, భక్తుల సంఖ్య మరింతగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇదే ఒరవడి కొనసాగితే మూలా నక్షత్రం రోజున భక్తులు మరింతగా వస్తారని భావిస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో ఎక్కువ మంది వస్తారని అంటున్నారు.





క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

సర్వజన కష్టాలు

సర్వజనాసుపత్రిలో సిబ్బందిపై వేధింపులు.. విచారణ ప్రారంభం

మచిలీపట్నం సర్వజనాసుపత్రిలో పాలన గాడి తప్పింది. పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ, ఆరోగ్యశ్రీలో పనిచేస్తున్న సిబ్బందిపై వేధింపులపర్వం కొనసాగుతోంది. ఈ వేధింపులు రోజురోజుకూ అధికం కావడంతో తట్టుకోలేని మహిళా కార్మికులు, ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేసే సిబ్బంది.. ముఖ్యమంత్రి, కలెక్టర్, ప్రజాప్రతినిధులకు పలు ఫిర్యాదులు చేశారు. ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రజాప్రతినిధుల పేర్లుచెప్పి కొందరు సిబ్బంది నగదు వసూలు చేయడంపైనా ఫిర్యాదులు అందడంతో ఎట్టకేలకు శుక్రవారం విచారణ ప్రారంభమైంది.

- కార్పొరేటర్ నుంచి కలెక్టర్, సీఎం స్థాయి వరకు బాధితుల ఫిర్యాదు
- కొందరు తమను టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆవేదన
- సెక్యూరిటీ సిబ్బంది నియామకాల్లో వసూళ్లకు పాల్పడటంపై ఆరా
- ఎట్టకేలకు స్పందించిన కలెక్టర్ బాలాజీ.. విచారణకు ఆదేశం
- బాధితుల నుంచి వివరాలు సేకరించిన విచారణాధికారి
- నేడూ కొనసాగింపు.. ముందుకొచ్చిన మరికొంతమంది బాధితులు

మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నం సర్వజనాసుపత్రిలో సిబ్బంది వేధింపులపై వరుస ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ డీకే బాలాజీ విచారణకు ఆదేశించారు. డాక్టర్ భానుమూర్తిని విచారణాధికారిగా నియమించగా, శుక్రవారం ఈ ఫిర్యాదులపై ఆయన విచారణ చేశారు. ఎంఎస్‌వోగా పనిచేసే ఉద్యోగి ఒకరు తమను ఇబ్బందులు పెడుతున్నాడని పారిశుధ్య కార్మికులు విచారణాధికారికి విన్నవించారు. ఈ ఎంఎస్‌వో.. తన విధులను పక్కనపెట్టి నిత్యం ఆర్ఎంవో కార్యాలయంలోనే తిష్టవేసి తన చిత్తానుసారంగా డ్యూటీలు వేస్తున్నాడని తెలిపారు. డ్యూటీలు వేసే అధికారం తనకు లేదన్నారు. ఈ ఎంఎస్‌వో బంధువర్గం, అనుచరవర్గం 12 మంది వరకు ఉన్నారని, వారితో తమను వేధింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. అదేమని ప్రశ్నిస్తే మరింత అధికంగా వేధిస్తున్నాడని వివరించారు. తాము పడుతున్న ఇబ్బందులపై పలుమార్లు ఆసుపత్రి అధికారులకు తెలియజేసినా పట్టించుకోవట్లేదని పేర్కొన్నారు. ఆసుపత్రి వ్యవహారాలను మొత్తం తన గుప్పెట్లో పెట్టుకున్న ఈ ఎంఎస్‌వో మహిళా కార్మికులను వివిధ రూపాల్లో తీవ్రస్థాయిలో వేధిస్తున్నాడన్నారు. ఇతని సమీప బంధువు ఒకరు సెక్యూరిటీ సూపర్‌వైజర్ హోదాలో ఉద్యోగం చేస్తున్నాడని, తానే సెక్యురిటీ ఆఫీసర్‌గా పెత్తనం చెలాయిస్తూ, తనకు అనుకూలమైన సెక్యూరిటీ సిబ్బందికి డ్యూటీలు వేస్తున్నాడని వివరించారు. ఇష్టంలేని సెక్యూరిటీ సిబ్బందిని తొలగిస్తూ, మరికొందరిని విధుల్లో చేరుస్తున్నాడని పేర్కొన్నారు. సెక్యూరిటీ సిబ్బంది నియామకంలో సెక్యూరిటీ సూపర్‌వైజర్ పెద్దమొత్తంలో నగదు వసూలు చేస్తున్నాడని కూడా సిబ్బంది తెలిపినట్లు సమాచారం.

ఆరోగ్యశ్రీ విభాగంలోనూ వేధింపులు

ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేసే ముగ్గురు సిబ్బంది తమకు మంత్రులు, ఎమ్మెల్యేలు తెలుసంటూ కొందరిని టార్గెట్ చేసి ఇబ్బంది పెడుతున్నారు. జనవరిలో ఐదుగురు మహిళా సిబ్బందిని విధుల నుంచి వెళ్లిపొమ్మని చెప్పి పంపేశారు. దీంతో ఈ ఐదుగురు మహిళా సిబ్బంది హైకోర్టును ఆశ్రయించారు. పీతా దుర్గ అనే కంప్యూటర్ ఆపరేటర్‌ను విధుల్లోకి తీసుకోవాలని జనవరిలో హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. కోర్టు ఆదేశాలతో ఈ ఉద్యోగిని విధుల్లోకి తీసుకున్నాక రోజుకు 15 గంటల పాటు పనిచేయించడం, ఇతర ఉద్యోగులు ఆమెకు సహకరించకుండా చేయడం, ఇతరత్రా వేధింపులకు గురిచేయడం చేశారు. దీంతో గత సోమవారం ఆమె నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న తమను తీవ్రస్థాయిలో వేధిస్తున్నారని, బాధిత ఉద్యోగులు ఇటీవల మచిలీపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని బాధిత ఉద్యోగులంతా కోరారు. పారిశుధ్య కార్మికులు చెప్పిన విషయాలను సీల్డ్ కవర్‌లో ఉంచామని, శనివారం కూడా విచారణ చేసి తుది నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని విచారణాధికారి తెలిపారు.

మరికొంతమంది ఫిర్యాదు

ఆసుపత్రిలో మహిళా కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదులపై విచారణ చేస్తున్నారనే సమాచారంతో మరికొంతమంది సిబ్బంది విచారణ అధికారుల వద్దకు వచ్చారు. తాము కూడా ఎంఎస్‌వో, సెక్యూరిటీ సూపర్‌వైజర్ల వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని, తాము అందించే వివరాలు కూడా నమోదు చేసుకోవాలని సూచించారు. తాము పడిన ఇబ్బందులను బయటకు చెబితే పరువు పోతుందని, కుటుంబాల్లో కలహాలు వస్తాయనే కారణంతో ఇంతకాలంగా మిన్నకుండిపోయామని, తాము చెప్పే విషయాలు బయటకు రాకుండా ఉండేలా విచారణ అధికారులు హామీ ఇవ్వాలని, అవసరమైతే తమను విచారణ చేసే సమయంలో వీడియోను కూడా ఏర్పాటు చేయాలని పలువురు మహిళా సిబ్బంది తెలిపారు. శనివారం వివరాలు సేకరిస్తామని, ఆసుపత్రి సూపరింటెండెంట్ సమక్షంలోనే ఈ విచారణ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

దసరా, విజయవాడ ఉత్సవ్ భేష్

కోల్‌కతా, మైసూరు జాబితాలో బెజవాడకు జాతీయ గుర్తింపు

- అన్ని జిల్లాల్లో పర్యాటక ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలి
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు కితాబు



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకలు, విజయవాడ ఉత్సవ్ నిర్వహణ ద్వారా బెజవాడకు జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తోందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. దసరా అంటే కోల్‌కతా, మైసూరు జ్ఞాపకం వస్తాయని, ఇప్పుడు విజయవాడ కూడా ఆ జాబితాలో స్థానం సంపాదించిందన్నారు. దసరా వేడుకలతో పాటు విజయవాడ ఉత్సవాలను బాగా నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం పర్యాటకాభివృద్ధి అంశాలపై సీఎం ప్రసంగించారు. టూరిజం యాంకర్ హబ్స్ గురించి మాట్లాడుతూ రాష్ట్రంలో పండుగలు బాగా జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంలోనే సీఎం దసరా ఉత్సవాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు పర్యాటకాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు.

డ్వాక్రా ఉత్పత్తులకు విజయ మార్కెటింగ్

కృష్ణామిల్క్ యూనియన్ 35వ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు



8

అమరావతి రైతులకు ఈ లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు

దసరా పర్వదినాన మెగా కార్నివాల్

అక్టోబరు 2, 3 తేదీల్లో నిర్వహణకు భారీ ఏర్పాట్లు

- బందరురోడ్డులో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- గిన్నిస్‌బుక్ రికార్డు సాధించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు
- 2న 3వేల మంది దసరా వేషధారణ కళాకారులతో ప్రదర్శన
- అధికారులతో కలిసి ఎంపీ చిన్ని ఏర్పాట్ల పరిశీలన



బందరురోడ్డులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీ కేశినేని చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

విజయవాడ కల్చరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : దసరా పర్వదినాన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో గిన్నిస్‌బుక్ రికార్డుకెక్కేలా మెగా కార్నివాల్ ప్రారంభంకానుంది. అక్టోబరు 2, 3 తేదీల్లో ఈ మెగా కార్నివాల్ నిర్వహిస్తారు. ఈ కార్నివాల్ ఏర్పాట్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం సమీక్షించారు.

బందరురోడ్డంతా పండుగ వాతావరణం

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు బందరు రోడ్డంతా కార్నివాల్‌కు వేదిక కానుంది. సుమారు 3 వేల మంది దసరా వేషధారణలు, కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో, రంగురంగుల వేషాలతో ఆకట్టుకోనున్నారు. దుర్గమ్మ వైభవాన్ని ప్రతిబింబించేలా సంప్రదాయ, మిగతా 6లో..

మూలకు ముందే అంతా ఉచితం

ఇంద్రకీలాద్రికి పెరిగిన భక్తుల తాకిడి

- ప్రతి దసరాలో మూలా నక్షత్రం రోజునే అన్ని క్యూలు ఉచితం
- ఈ ఏడాది మహాలక్ష్మీ అలంకారం రోజే మొదలైన రద్దీ
- అన్ని క్యూలు ఉచితంగా వదిలేసిన అధికారులు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : 'వీఐపీలకు అంతరాలయ దర్శనం రద్దుతో పాటు అన్ని క్యూ మార్గాల్లో ఉచిత దర్శనం..' ఏటా దసరా ఉత్సవాల్లో మూలా నక్షత్రం రోజున అమలు జరిగే విధానమిది. ఈ ఏడాది దసరా ఉత్సవాల్లో ఈ పరిస్థితి ముందే వచ్చింది. శుక్రవారం శ్రీమహాలక్ష్మీదేవి అలంకారంలో మిగతా 6లో..





దుర్గమ్మ సన్నిధిలో గవర్నర్ నజీర్

ఇంద్రకీలాద్రి/చిట్టినగర్, సెప్టెంబరు 26 (ఆంధ్ర జ్యోతి) : ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మీదేవి అలంకారంలో కనక దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో వీకే శీనానాయక్‌లు గవర్నర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఆలయ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. భక్తుల ఏర్పాట్లు, సౌకర్యాలపై ఆరాతీశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, జేసీ ఎస్.ఇలక్కియ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తదితరులు పాల్గొన్నారు.



అమ్మా.. దుర్గమ్మా..

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ భక్తులకు శుక్రవారం మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం మూడు గంటల నుంచే భక్తులు పోటెత్తారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తదితర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు దుర్గమ్మను దర్శించుకున్నారు.



అరాచక శక్తుల నుంచి అమ్మ రక్షించాలి

» త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

అరాచక శక్తుల నుంచి దేశాన్ని రక్షించాలని అమ్మవారిని ప్రార్థించినట్టు త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి చెప్పారు. దసరా నవరాత్రులలో శుక్రవారం శ్రీమహాలక్ష్మిగా దర్శనమిస్తున్న అమ్మవారిని ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్‌లతో కలిసి ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో, అర్చకస్వాములు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని శక్తి పీఠాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గతవారం త్రిపుర రాష్ట్రంలోని త్రిపుర సుందరీదేవిని దర్శించుకున్నానని, ఈరోజు మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలను అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

అమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో..



- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం మహాలక్ష్మీదేవి అలంకృత దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ, అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజలు క్షేమంగా ఉండాలన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు ముఖ్యమంత్రికి మరింత శక్తి ఇవ్వాలని కోరుకున్నట్టు మంత్రి తెలిపారు. భక్తులకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని, అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు.

ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను శుక్రవారం మహాలక్ష్మి అలంకారంలో శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు, అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.



మోషేన్‌రాజుకు వేదాశీర్వచనం

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 26 (ఆంధ్ర జ్యోతి) : ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలలో వివిధ అలంకారాల్లో దుర్గమ్మను దర్శించుకోవటానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. విజయవాడ నుంచే కాకుండా పరిసర ప్రాంతాలు, రూరల్ గ్రామాలు ఇతర జిల్లాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకోవటానికి తరలివస్తుండటంతో కెనాల్ రోడ్డు, దుర్గాఘాట్, రథం సెంటర్, మునిసిపల్ ఆఫీస్, సీతమ్మవారి పాదాలు ఇలా ఇంద్రకీలాద్రి పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కోలాహలంగా కనిపిస్తున్నాయి. పలువురు భక్తులు కాలినడకన తరలివస్తున్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి నుంచి క్యూలో కొండపైకి చేరుకుంటున్నారు. జై

ఇంద్రకీలాద్రికి పెరిగిన భక్తుల రద్దీ

దుర్గా జైజై దుర్గా అంటూ అమ్మవారి స్మరణ చేస్తున్నారు. రద్దీ సమయంలో అమ్మవారి దర్శనం రెండు గంటలకు పైగా పడుతోంది. ముఖ్యంగా మూలా నక్షత్రం నాడు సరస్వతీ దేవీ అలంకారంలో దుర్గమ్మను దర్శించుకోవటానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఆదివారం, శుక్రవారాలు అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈసారి 11రోజులు మహోత్సవాలు రావటంతో ప్రత్యేకంగా గురువారం కాత్యాయనీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. పదేళ్లకోసారి కాత్యాయనీదేవిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు వేకువజామునుంచే తరలివచ్చారు. మహాలక్ష్మీదేవి అలంకారంలో శుక్రవారం దుర్గమ్మను దర్శించేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. వేకువజామున 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభమయ్యాయి. క్యూలు మధ్యాహ్నం కూడా కిక్కిరిసి ఉన్నాయి. లక్ష మందికి పైగా దర్శించుకుంటారని అంచనా, శుక్రవారం, మహాలక్ష్మీదేవి అలంకారంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఆదాయం రూ.37.38 లక్షలు

ఇంద్రకీలాద్రి : దుర్గామల్లేశ్వర దేవస్థానం దసరా మహోత్సవాలలో నాలుగోరోజు గురువారం వివిధ రూపాల్లో మొత్తం రూ.37,38,042లు ఆదాయం సమకూరినట్టు ఈవో వీకే శీనానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.300లు టికెట్‌ల ద్వారా రూ.6,92,700లు, రూ.100ల ద్వారా రూ.2,67,600లు, లడ్డూ ప్రసాదం (ఒక్కొక్క లడ్డూ రూ.15లు) ద్వారా రూ.4,09,595లు, రూ.100ల లడ్డూ ద్వారా రూ.20,71,000లు లభించినట్టు పేర్కొన్నారు. పరోక్ష ప్రత్యేక కుంకుమార్చనల (టికెట్ రూ.3వేలు) టికెట్ల ద్వారా రూ.66వేలు, పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన (టికెట్ రూ.5వేలు) టికెట్‌ల ద్వారా రూ.10 వేలు, చండీ హోమం (టికెట్ రూ.4వేలు) టికెట్‌ల ద్వారా రూ.16వేలు, ప్రత్యేక ఖడ్గమాలార్చన (టికెట్ రూ.5,116లు) టికెట్ల ద్వారా రూ.35,812లు పుస్తకాలు, ఫోటోలు, క్యాలెండర్ల ద్వారా రూ.9,885లు, తలనీలాల సమర్పణకు (టికెట్ రూ.40) టికెట్ల ద్వారా రూ.85,680లు, ఇతరత్రా రూ.8,500లు, లడ్డూ ప్రసాదం ఆన్‌లైన్ ద్వారా రూ.65,270లు, మొత్తం కలిపి రూ.37,38,042లు లభించినట్టు ఈవో వివరించారు.



అమ్మ కటాక్షం కోసం



కనకదుర్గమ్మకు కాణిపాకం పట్టు వస్త్రాలు



కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం తరపున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్, ఈవో పి.కిషోర్

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : దసరా నవరాత్రుల్లో ఐదో రోజు మహాలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మకు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం తరపున పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం, దసరాకు రెండు పర్యాయాలు అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పించే సంప్రదాయం ఉందని చెప్పారు. కాణిపాకం దేవస్థాన ఈవో పెంచల కిశోర్, స్థానాచార్యుడు ఫణీంద్ర స్వామితో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించినట్టు చెప్పారు. ఇంద్రకీలాద్రిపై భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగాన్ని అభినందించారు.



సీతమ్మవారి పాదాలు ఘాట్ వద్ద జల్లు స్నానాలు

మెగా డీఎస్సీ విజయవంతం

» కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం



వన్‌టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి విజయం సాధించిందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. ఆటోనగర్‌లోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్ పర్యవేక్షణలో విద్యాశాఖ మంత్రిగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన 150రోజుల్లో పూర్తిస్థాయిలో నిర్వహించి, ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించారన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సమర్థవంతంగా పూర్తిచేసిన ఘనత లోకేశ్‌కే దక్కిందన్నారు. టీడీపీ కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) మాట్లాడుతూ, ఉపాధ్యాయ నియామకాలు చంద్రబాబు, లోకేశ్ హయాంలో మాత్రమే జరిగాయన్నారు. కొట్టేటి హనుమంతరావు, ఎస్ఎం ఫైజాన్, పరిశపోగు రాజేష్, పామర్తి కిషోర్ బాబు, సోలంకి రాజు జైన్, బత్తుల దుర్గారావు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో చైర్మన్ జీవన్ వెంకట్రావు, సొసైటీ డైరెక్టర్లు

త్వరలో గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ 131 బ్రాంచ్‌ల ఏర్పాటు

» చైర్మన్ మేడూరు జీవన్ వెంకటరావు

గొల్లపూడి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ ఇప్పటివరకు 23 బ్రాంచీలను స్థాపించిందని రానున్నరోజుల్లో రాష్ట్రం మొత్తంలో 131 బ్రాంచ్‌లు స్థాపించాలన్న సంకల్పంతో తామంతా పనిచేస్తున్నట్టు గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మేడూరు జీవన్ వెంకటరావు తెలిపారు. శుక్రవారం గొల్లపూడి శివారు సీఏ కన్వెన్షన్‌లో 6వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024 నుంచి 2025 మార్చి 31 నాటికి 83.60 లక్షలు డిపాజిట్లు చేశారని అన్నారు. అదేవిధంగా రూ.59.41 లక్షలు లోన్లను ఇచ్చినట్టు తెలిపారు. మార్చి నుంచి సెప్టెంబరు వరకు మొత్తంగా రూ.100 కోట్ల డిపాజిట్లను అధిగమించినట్టు తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడికృష్ణాలో 23 బ్రాంచిలు ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అభివృద్ధి చెందుతున్న 131 మండలాల్లో తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసే సంకల్పంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. చిరు వ్యాపారులకు రోజువారి తక్కువ వడ్డీకి ఇవ్వాలనే ఉద్దేశంతో సొసైటీ స్థాపించినట్టు తెలిపారు. రూ.200 కోట్లు డిపాజిట్లు సేకరించి, లక్షమంది చిరు వ్యాపారులకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ధర్మనిధి ఆదాయ పథకంలో ఆలయాలు, చర్చిలు, మసీదులు, సేవా సంస్థలు, వికలాంగ సంస్థలు, తదితర సంస్థలు డిపాజిట్లు చేస్తే 14.4% అంటే నెలకు రూ.లక్ష డిపాజిట్ చేస్తే వారికి రూ.1200 వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దామర్ల పూర్ణిమ సొసైటీ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

దసరా పర్వదినాన మెగా కార్నివాల్

(5వ పేజీ తరువాయి)

జానపద, సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శించనున్నారు. ప్రత్యేకంగా తయారు చేయించిన రథంపై అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగించనున్నారు.

ఏర్పాట్ల పరిశీలన

కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం ఈ కార్నివాల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. బందరు రోడ్డులోని డి అడ్రస్ మాల్ ఎదుట ఏర్పాటు చేస్తున్న సభావేదిక స్థలాన్ని పరిశీలించారు.

ముఖ్య అతిథుల రాక.. భద్రతా చర్యలపై దృష్టి

ఈ కార్నివాల్‌కు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరవుతుండటంతో భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉండటంతో రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు, ప్రత్యేక సదుపాయాలు సిద్ధం చేయాలని ఎంపీ సూచించారు. కార్నివాల్‌లో పాల్గొనబోయే కళాకారులు, ప్రేక్షకుల కోసం నీటి సదుపాయం, వైద్య శిబిరాలు, పార్కింగ్, శానిటేషన్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, భద్రతను దృష్టిలో పెట్టుకుని అదనపు సిబ్బందిని సిద్ధం చేయాలని పోలీసులకు సూచించారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దసరా ఉత్సవాలు : ఎంపీ కేశినేని శివనాథ్

'విజయవాడ దసరా ఉత్సవాలు కేవలం నగర స్థాయిలోనే కాకుండా దేశ, ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా ఈ కార్నివాల్ నిర్వహించనున్నాం. మొత్తం 3 వేల మంది కళాకారులతో జరిగే ఈ అద్భుత ప్రదర్శన ద్వారా గిన్నిస్‌బుక్ రికార్డుల్లో ఎక్కనున్నాం. విజయవాడ దసరా ఉత్సవాలు భవిష్యత్తులో మరింత విశిష్టంగా నిలుస్తాయి.' అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, పాలచూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మూలకు ముందే అంతా ఉచితం

(5వ పేజీ తరువాయి)

దుర్గమ్మ భక్తులకు దర్శనమివ్వగా, రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. సాయంత్రం 6 గంటలకు 90 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. ఇంకా క్యూల్లో 18 వేల నుంచి 20 వేల మంది వరకు భక్తులు ఉన్నారు. దీంతో అధికారులు ఆలస్యానికి ఆస్కారం ఉన్న పరిస్థితులను రద్దు చేశారు. రూ.100, రూ.300 క్యూల్లోని భక్తులను ఉచితంగా దర్శనానికి పంపారు. ఈ రెండు క్యూల్లో ఉన్న భక్తుల వద్ద ఎలాంటి టికెట్ తీసుకోవద్దని అధికారులు ప్రకటించారు. క్యూల్లో ఉన్న భక్తులకు రాత్రి 12 గంటల వరకు దర్శనం కల్పిస్తామని వెల్లడించారు.

వీఐపీల తాకిడితో సామాన్య భక్తులకు ఇబ్బందులు

» ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : దుర్గగుడి దసరా ఉత్సవాలలో పెద్ద ఎత్తున వీఐపీలు అమ్మవారి దర్శనానికి రావటంతో సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, వీఐపీలు వారికి కేటాయించిన సమయాలలో మాత్రమే అమ్మవారి దర్శనానికి రావాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. శుక్రవారం కొండపైన మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. కలెక్టర్, పోలీసు కమిషనర్, దేవదాయ శాఖ అధికారులు సంయుక్తంగా భక్తులకు సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం సులువుగా కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. వీఐపీలు తమకు కేటాయించిన సమయాలలో మాత్రమే అమ్మవారి దర్శనానికి రావాలని, వేరే సమయంలో దర్శనానికి వస్తే ఏమీ చేయలేకపోతున్నామని, దానివల్ల సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలు లేకుండా భక్తులకు త్వరగా అమ్మవారి దర్శనం కలిగించే విధంగా వీఐపీలు సహకరించాలని కోరారు. ఏదైనా చిన్న చిన్న సంఘటనలు జరిగినా వెంటనే వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు 90వేలమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు


లబ్బీపేట: దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిలక్ష్మిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. అమ్మవారిని హోంమంత్రి అనిత, మంత్రి అచ్చెన్నాయుడులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అనిత క్యూలో భక్తులతో ఏర్పాట్లపై అడిగితెలుసుకున్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.



ఏర్పాట్లపై భక్తులతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత



పోలీసు కంట్రోల్ రూం రోడ్డు







విద్యుత్ కాంతుల్లో ఎంజీ రోడ్డు

నగరం.. ధగ ధగ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : బెజవాడ ధగధగలాడుతోంది. నగరం యావత్తూ విద్యుత్ కాంతులతో వెలిగిపోతోంది. ఇటు దసరా ఉత్సవాలు.. అటు విజయవాడ ఉత్సవ్ తో విజయవాడ నగరం యావత్తూ దేదీప్యమానంగా మెరిసిపోతుంది. రాత్రి వేళ నగర అందాలను చూడాలంటే రెండు కళ్లు చాలడం లేదు. సప్తవర్ణ శోభితంతో విజయవాడ మెరిసిపోతోంది. ఎంత చూసినా తనివితీరనిది. రాత్రుళ్లు విద్యుత్ కాంతులను చూసేందుకు నగర ప్రజలు వస్తున్నారు. అందాలతో సెల్ఫీలు తీసుకుంటున్నారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రి, కనకదుర్గానగర్, కనకదుర్గా ఫ్లైఓవర్, ప్రకాశం బ్యారేజీ ఇలా పరిసర ప్రాంతాలన్నీ దేదీప్యమానంగా వెలుగొందుతుంటే.. మరోవైపు విజయవాడ నగరంలో ప్రధాన జాతీయ రహదారులు ఎన్‌హెచ్-65, ఎన్‌హెచ్-16, అంతర్గత ప్రధాన రహదారులు బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, ఈట్ స్ట్రీట్‌లు లైటింగ్‌తో ప్రకాశిస్తున్నాయి. నగరంలో వ్యాపార దుకాణాలు, మాల్స్, హోటల్స్ ఇలా ఎటు చూసినా విద్యుత్ కాంతుల సోయగం కనిపిస్తోంది. కనువిందు చేయనున్న ఈ దృశ్యాలను వీక్షించాలంటే బెజవాడ రావాల్సిందే!



బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

జంక్షన్ బస్టాండ్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్‌కుమార్ సీసీ కెమెరాలను ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించాలని డిపో మేనేజర్ శివాజీ కోరగా పుట్టగుంట స్పందించి రూ.75వేలు విరాళం అందించారు. ఆ సొమ్ముతో బస్టాండ్ ఆవరణలో 14 కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని శుక్రవారం పుట్టగుంట పరిశీలించి ప్రారంభించారు. సూపర్‌వైజర్ కృష్ణ ప్రసాద్, కంట్రోలర్ వాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించిన పుట్టగుంట సతీష్‌కుమార్

వైభవంగా దసరా మహోత్సవాలు

మహాలక్ష్మీగా అమ్మవారు దర్శనం



గన్నవరంలో కరెన్సీ నోట్ల అలంకరణలో అమ్మవారు



కానూరు శివాలయంలో మహాలక్ష్మీ దేవిగా అలంకరణలో..



హనుమాన్‌జంక్షన్‌లో ధనలక్ష్మీగా అమ్మవారు దర్శనం

పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఐదో రోజు శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు గ్రామాల్లోని ఆలయాల్లో అమ్మవారు పలు అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ పందిళ్లలో విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

గన్నవరం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దావాజీగూడెం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి రూ.40వేల కరెన్సీ నోట్లతో అలంకరణ చేశారు. 300 మంది సువాసినీలచే సామూహిక కుంకుమార్చనలు చేశారు. స్థానిక గాయత్రి మందిరం, యాదవుల పేట ఆలయం, లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రీ మహాలక్ష్మీ దేవిగా అమ్మవారు భక్తులచే పూజలందుకున్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ మంగళగౌరిదేవిగా అలంకరణ చేశారు. సూరంపల్లి, బుద్ధవరం, కేసరపల్లి తదితర గ్రామాల్లో మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

● **కానూరు:** కానూరులోని పార్వతి సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో పార్వతీదేవి మహాలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి ఫణి, కృష్ణవణి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

● **ఉయ్యూరు:** శ్రీజగదంబా సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో లలితాత్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. చిన ఓగిరాల చింతలతోటలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో టీడీపీ నాయకులు, భవానీ దీక్షాపరులు, స్థానికులు పూజలో పాల్గొన్నారు. కాటూరు, కలవపాముల, పెదఓగిరాల, గండిగుంటలో దసరా వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. సామూహిక కుంకుమపూజలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

● **హనుమాన్‌జంక్షన్:** స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం రాజరాజేశ్వరిదేవిని ధనలక్ష్మిగా అలంకరించి పూజలు నిర్వహించారు.ఏలూరు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపం, బాపులపాడు శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయాల్లో అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.


● **ఉంగుటూరు:** ఆత్కూరు శ్రీకనక దుర్గా అమ్మవారి ఆలయం, లంకపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో అమ్మవార్లను కరెన్సీ నోట్లతో అలంకరించారు. లంకపల్లిలో వేదపండితులు చదలవాడ శివనాగేశ్వరరావు, కుమారస్వామి ఆధ్వర్యంలో నాగలింగం గోపీవిశ్వనాథ శాస్త్రి, శ్రీవల్లి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయకమిటీ పెద్దలు అన్నం జ్వాలా నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

● **హనుమాన్‌జంక్షన్‌రూరల్:** మడిచర్లలోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జునస్వామి వారి దేవస్థానంలో అమ్మవారికి రూ.లక్ష నోట్లతో అలంకరించి మహాలక్ష్మీదేవి అవతారంలో ప్రత్యేక పూజ నిర్వహించారు.

రూ.55,555 నాణేలతో పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజ ఏర్పాట్లను పర్యవేక్షించారు. రంగన్నగూడెంలో అమ్మవారిని 100రూపాయల నోట్ల దండలతో అలంకరించారు.

మహిళలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మల్లవల్లిలో అర్చకుడు చేజర్ల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అక్కినేని కృష్ణాజీ, హేమలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సహస్రనామ కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. కొత్తపల్లి, బిళ్లనపల్లి, ఉమామహేశ్వరపురం తదితర గ్రామాల్లో శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు.



రంగన్నగూడెంలో నోట్ల దండలతో అలంకరించిన మహాలక్ష్మీదేవి



మడిచర్లలో లక్ష రూపాయల నోట్లతో అలంకరించిన అమ్మవారు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ కూటమి నేతలు

తాడిగడప మునిసిపాలిటీగా పేరు మార్పుపై సంబరాలు

పెనమలూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వైఎస్సార్ తాడిగడప మునిసిపాలిటీగా నామకరణం చేసిన తర్వాత ఇన్నేళ్లకు తాడిగడప మునిసిపాలిటీగా ఆవిర్భవించిన సందర్భంగా ప్రజలు వేడుకలు జరుపుకొన్నారు. శుక్రవారం పోరంకి టీడీపీ కార్యాలయంలో పేరును మార్చడంలో కృషి చేసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు ప్రజలు, టీడీపీ కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, తుమ్మల రాంకుమార్, పీతా గోపీచంద్, బోడె సురేంద్ర, బొంగరాల అబ్రహాం, మహిళానేతలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

గుడివాడ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి కృషి చేస్తుందని మోటూరు డాక్టర్ సి.చుపక్ తేజ అన్నారు. శుక్రవారం గుంటాకోడూరులో స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటానికి ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సర్పంచ్ అంగడాల భారతి, ఎంపీటీసీ రామాంజనేయులు, గుంటాకోడూరు సహకార సంఘం మాజీ అధ్యక్షుడు వీర్రాజు, పాల్గొన్నారు.

FORM No.8
ORDER OF ATTACHMENT TO COMPEL THE APPEARANCE OF A PERSON ACCUSED.
(See Section 85)C

To
Khambhampati Omkareswara Krishna Karthik
S/o. Sambasiva Rao, working as RMP
Now residing at Prameela Residency,
College Road, VUYYURU
Vuyyuru Mandal, Krishna District.

WHEREAS complaint has been made before me that Smt. Bolisetty Padma, W/o. Late Venkata Rama Subrahmanya Prasad, aged about 55 years, House wife, Resident of Katuru Village, Vuyyuru Mandal, Krishna District accused has commited (or is suspected to have commited) the offence in CC.No.74 / 2018 on the file of Hon'ble Xth Addl. Judicial Magistrate of First Class at Vuyyuru under Section 138 of Negotiable Instruments Act and it has been returned to a warrant of arrest thereupon issued that the said BOLISETTY PADMA cannot be found; and whereas it has been shown to my satisfactioin that the BOLISETTY PADMA has absconded (or is concealing herself to avoid the service of the said warrant) and thereupon a Proclamation has been or is being duly issued and published requiring the said BOLISETTY PADMA to appear to answer the said charge within 10 days; and whereas the said BOLISETTY PADMA is possessed of the following property other than land paying revenue to Government, in the Katuru village of Vuyyuru Mandal, in the District of KRISHNA and an order has been made for the attachment thereof, which is mentioned hereunder

SCHEDULE : The property in an extent of 95 sq yds. or 79.80 sq. mts. of residential site and tiled house therein with a plinth area of 169 s.ft. along with ACC roofed toilets with a plinth area of 63 s.ft. bearing Door No.9-126 in R.S.No.810/1A3 of Katuru village, Vuyyuru Mandal (the said property covered under sale deed No. 582/2013 of SRO Vuyyuru) within the limits of SRO Vuyyuru, Krishna District is being bounded by : East: Site belongs to Anne Veera Raghavaiah 29 feet, South: Joint path way alloted to B.Padma and Anne Veera Raghavaiah etc., 26.7 feet West: Bazar 31 feet, North: Property sold to Bolisetty Sriram, 30.5 feet.

// By order of the Hon'ble Court //
KAGITHA GOPICHANDU
ADVOCATE FOR COMPLAINANT

ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

» ఎంపీపీ వడ్లమూడి సరోజిని

ఉంగుటూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన జీవనానికి పౌష్టికాహారం చాలా అవసరమని ఎంపీపీ వడ్లమూడి సరోజిని అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పొట్టిపాడులో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఆర్గానిక్ పప్పులు, చిరుధాన్యాలతో తయారుచేసిన పలు రకాల ఆహారపదార్థాల ప్రదర్శనను తిలకించి, వాటిలో వుండే పోషకవిలువలు, అవి నశించకుండా వండే విధానం వివరించారు. సర్పంచ్ కత్తుల జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.పద్మాదేవి, వార్డు మెంబర్లు, ఆశా, అంగన్వాడీ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన తప్పనిసరి

పామర్రు, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): పంచాయతీల అభివృద్ధికి సంబంధిత వస్తువుల కొనుగోలు విషయంలో జీఎస్టీ పన్ను చెల్లింపుల విధానం పట్ల పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా అవగాహన కలిగి యుండాలని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శులకు జీఎస్టీ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో కె.జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ బి.రంగారావు, ఎంపీడీవో జ్యోతి, పాల్గొన్నారు.

గ్రామాలను చెత్తరహితంగా మార్చడమే

'స్వచ్ఛతా హీ సేవా' లక్ష్యం

ఉంగుటూరు, సెప్టెంబరు 26 (ఆంధ్ర జ్యోతి) : గ్రామాలను స్వచ్ఛంగా, చెత్తరహితంగా మార్చడమే స్వచ్ఛతా హీ సేవా లక్ష్యమని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.కె.ఎస్.వి.ప్రసాద్ అన్నారు. స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం తేలప్రోలులో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలో చెత్తను శుభ్రం చేశారు. అనంతరం జాతీయ రహదారి పక్కన 50 మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



తేలప్రోలులో జాతీయరహదారి పక్కన మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

పేద విద్యార్థులకు అండగా లిటిల్ హోప్ ట్రస్ట్



విద్యార్థులకు బ్యాగ్‌లు అందజేస్తున్న విఘ్నేష్

గన్నవరం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులను ఆదుకోవటమే తమ లక్ష్యమని విలేజ్ రికన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విఘ్నేష్ సున్నపు అన్నారు. మండలంలోని కేసరపల్లి శివారు చెంచులకాలనీలో విలేజ్ రికన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ (వీఆర్వో), లిటిల్ హోప్ ట్రస్ట్ సహకారంతో 80 మంది విద్యార్థులకు బ్యాగ్‌లు, విద్య సామాగ్రి శుక్రవారం అందజేశారు. చిన్నారావు, జాస్మిన్, కార్ల అన్ని పద్మ, తోటి విద్యార్థులు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యదర్శి పవన్‌కుమార్, వెంకట రమణ, పాల్గొన్నారు.

మహిళలకు మెరుగైన వైద్యమే లక్ష్యం

» వైద్యులు వాహిని, ప్రణయ్‌సాగర్

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన మహిళ తన కుటుంబాన్ని ఆరోగ్యవంతంగా చేస్తుందని అందుకే మహిళలకు మెరుగైన వైద్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని డాక్టర్ వాహిని, డాక్టర్ ప్రణయ్‌సాగర్ తెలిపారు. అంపాపురంలో శుక్రవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బలమైన కుటుంబాల కోసం అవగాహన, మహిళలకు గర్భాశయ క్యాన్సర్, కిషోర బాలికలు, మహిళలు రక్తహీనత బారిన పడకుండా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆయుష్ ఆధ్వర్యంలో డాక్టర్ వాహిని మోకాళ్ల నొప్పులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, ఆయిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడె రేవంత్, రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ శరత్‌చంద్ర, హెల్త్ విజిటర్ నాగలక్ష్మి, సీహెచ్‌వో దీక్షిత, ఏఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆయుష్ డాక్టర్ వాహిని, డాక్టర్ ప్రణయ్‌సాగర్

ప్రజలందరికీ సమానంగా న్యాయ సేవలు

» సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ



గన్నవరం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరికీ ఎటువంటి తారతమ్యాలు లేకుండా సమానంగా న్యాయసేవలు అందాలని అప్పుడే న్యాయవ్యవస్థపై నమ్మకం, విశ్వాసం కలుగుతుందని గన్నవరం మండల సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎస్ అరుణ శ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. న్యాయ సహాయం ద్వారా అందరికీ న్యాయం అనే కార్యక్రమంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పరిధిలోని రెండు మండలాల్లో ఉన్న ప్రజలు, రచయితలు కళాకారులు, యువత, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ అంశంపై ఫొటోగ్రఫీ, స్కెచ్, వీడియోలు, పెయింటింగ్‌లు వేసి వాటిని అక్టోబరు 3న మండల లీగల్ సర్వీసెస్ కమిటీకి సమర్పించాలని కోరారు.



ఎల్వోసీ పత్రాలను అందిస్తున్న మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్

ఎల్వోసీ పత్రాల అందజేత

పెనమలూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పోరంకి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం 9 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీ పత్రాలను టీడీపీ నేతలు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్‌లు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు పాల్గొన్నారు.

దుర్గగుడి కమిటీ సభ్యులుగా వెలగపూడి, అన్నవరపు

పెనమలూరు, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): విజయవాడ కనకదుర్గ గుడి ఆలయ కమిటీని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఆలయ బోర్డు సభ్యులుగా 16 మందిని ప్రభుత్వం నియమించింది. కొద్ది రోజుల క్రితం దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా పోరంకికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా రాధాకృష్ణ(బొర్రా గాంధీ)ని నియమించిన ప్రభుత్వం పెనమలూరు నియోజకవర్గం నుంచి టీడీపీ సీనియర్ నాయకులు వెలగపూడి శంకరబాబును, కంకిపాడు నుంచి సీనియర్ టీడీపీ మహిళానేత అన్నవరపు వెంకట శివపార్వతిని కమిటీ సభ్యులుగా నియమించారు. వీరిలో వెలగపూడి శంకరబాబు టీడీపీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో దుర్గగుడి కమిటీలో సభ్యునిగా సేవలందించారు. మరోమారు ఆయనకు అవకాశం ఇచ్చినట్లయింది.

అసంపూర్తి సర్వీస్ రోడ్డుతో అవస్థలు

ఉయ్యూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : విజవాయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిలో గండిగుంట గ్రామ పరిధి ఆనందపురం వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణం ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉయ్యూరు నుంచి ఆనందపురం, వెంకటాపురం, చినఓగిరాల, ఆకునూరు గ్రామాలకు వెళ్లేందుకు, ఆ గ్రామాల నుంచి ఉయ్యూరు వైపు వచ్చేందుకు ఇదే సర్వీస్ రోడ్డు ఉపయోగించాల్సిన పరిస్థితుల్లో గ్రామాల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది. గండిగుంట-ఆనందపురం మధ్యలో కొంతమేర సర్వీస్ రోడ్డు మెటల్ వేసి నిర్మాణం పూర్తిచేయకపోవడంతో గుంతలు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిలిచి చెరువుల్లా తయారవడంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



విజయవాడ- మచిలీపట్నం జాతీయరహదారి పక్కన ఆనందపురం వద్ద సర్వీస్‌రోడ్డు దుస్థితి

18 మందితో దుర్గగుడి ధర్మకర్తల మండలి

● ఇద్దరు ప్రత్యేక ఆహ్వానితులు ● తెలంగాణ నుంచి ఒకరికి అవకాశం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించింది. మొత్తం 18 మందికి మండలిలో స్థానం కల్పిస్తూ ప్రభుత్వం శుక్రవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేసింది. శరన్నవరాత్రి ఉత్సవాలకు ముందు పోరంకి గ్రామానికి చెందిన బొర్రా రాధాకృష్ణను చైర్మన్‌గా నియమించింది. ఆ సమయంలో ధర్మకర్తల మండలిని నియమిస్తుందని భావించారు. తాజాగా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవ్వడంతో ప్రభుత్వం తాత్కాలికంగా 96 మందితో ఉత్సవ కమిటీని నియమించింది. ఇందులో ఉమ్మడి కృష్ణాజిల్లాకు కూటమి నేతలకు స్థానం కల్పించారు. శరన్నవరాత్రులు ఆదో రోజుకు చేరుకున్న సమయంలో ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించింది. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, అనంతపురం, నెల్లూరు జిల్లాలకు ఈ మండలిలో ప్రాతినిధ్యం కల్పించారు. 16 మందిని సభ్యులుగాను, మరో ఇద్దరిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించింది. అవ్వారు శ్రీనివాసరావు(విజయవాడ పశ్చిమ, బీజేపీ), జెడితి దుర్గారావు(విజయవాడ సెంట్రల్, టీడీపీ), గూడపాటి వెంకట సరోజినీ దేవి(మైలవరం, టీడీపీ) జీవీ నాగేశ్వరావు(రేపల్లె, టీడీపీ), హరిప్రియ(హైదరాబాద్, తెలంగాణ బీజేపీ) జంగా లక్ష్మీదేవి(తాడిపత్రి, టీడీపీ), మన్నె కళావతి(నందిగామ, టీడీపీ), మేరు గ్రావణి(దెందులూరు, టీడీపీ), పద్మావతి ఠాకూర్(విజయవాడ పశ్చిమ, జనసేన), పనబాక భూలక్ష్మి(నెల్లూరు రూరల్ , టీడీపీ) పెనుమత్స రామవరాజు(విజయవాడ సెంట్రల్, బీజేపీ), వెలగపూడి శంకర్‌బాబు(పెనమలూరు, టీడీపీ), సుకాశి సరిత (విజయవాడ పశ్చిమ, టీడీపీ), తంబాళపల్లి రమాదేవి(నందిగామ, జనసేన), తొటకూర వెంకట రమణారావు(తెనాలి, జనసేన) అన్నవరపు వెంకట శివ పార్వతి (పెనమలూరు, టీడీపీ)కి స్థానం కల్పించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మార్తి రమ్యాప్రభా(విజయవాడ) ఏలేశ్వరపు సుబ్రహ్మణ్య కుమార్(విజయవాడ)ను ధర్మకర్తల మండలిలో నియమించారు.

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆత్మీయ స్వాగతం


త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుజనాచౌదరి.

విద్యాధరపురం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డికి మాజీ కేంద్ర మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి శుక్రవారం ఆత్మీయ స్వాగతం పలికారు. విజయవాడలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, ఇతర కార్యక్రమాలకు విచ్చేసిన ఇంద్రసేనా రెడ్డి తాడిగడపలోని ఎమ్మెల్యే సుజనా చౌదరి క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుజనా చౌదరితో పాటు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ త్రిపుర గవర్నర్‌తో భేటీ అయ్యారు. కొద్దిసేపు వారు వివిధ అంశాలపై ముచ్చటించారు.

పద్మావతికి న్యాయస్థానంలో చుక్కెదురు

● ప్రసాదంపాడు సర్పంచ్ ఎన్నికకు క్లీన్‌చిట్

ప్రసాదంపాడు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలు -2021లో ప్రసాదంపాడు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాను దాఖలు చేసిన నామినేషన్‌ను ఎన్నికల అధికారి ఉద్దేశపూర్వకంగా తిరస్కరించారని పేర్కొంటూ కోర్టుకెక్కిన మురుపాక పద్మావతికి న్యాయస్థానంలో చుక్కెదురైంది. వర్ధమాతి రామవరప్పాడు పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహించింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉండడంతో ఆమె నామినేషన్‌ను అప్పటి రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దీంతో ప్రసాదంపాడు పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచ్ గంగారత్నం సర్పంచ్‌గా గెలుపొందారు. దీన్ని సవాల్ చేస్తూ అధికారులపై అప్పటి రాజకీయనేతలు తన నామినేషన్ తిరస్కరించేలా ప్రభావితం చేశారని పద్మావతి న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు. విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విచారణ చేపట్టింది. జాయింట్ కలెక్టరేట్‌తో పాటు పలువురిని విచారించిన న్యాయమూర్తి పిటీషన్‌ను కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సీఎంను తప్పుదారి పట్టిస్తున్న అధికారులు

● ఏపీ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీంద్రరాజు

గాంధీనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రియల్ టైం గవర్నెన్స్ పేరుతో సీఎం చంద్రబాబును అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారని ఏపీ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీహెచ్.రవీంద్రరాజు ఆరోపించారు. 2014-19లో కూడా అధికారులు చంద్రబాబును తప్పుదారి పట్టించి అధికారం కోల్పోయేలా చేశారని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి లో వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా రియల్ టైం గవర్నెన్స్‌ను నమ్ముకుంటే భవిష్యత్‌లో కూటమి ప్రభుత్వానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు. రెవెన్యూశాఖపై పలు పత్రికల్లో ఆరోపణలు వస్తున్నాయని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వేలో జరిగిన పొరపాట్ల వల్ల రెవెన్యూశాఖలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.

కేసు నుంచి తప్పించడం సరికాదు : ముత్తయ్య

గాంధీనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఓటుకు నోటు కేసులో ఏ-4 గా తన ప్రమేయం లేకుండా వేసిన క్రాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సరైనదికాదని జెరూసలేము ముత్తయ్య ఆరోపించారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో ఏపీ సీఎం చంద్రబాబు దోషిగా తేలితే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కూలిపోతుందని, అందువల్లే సుప్రీంకోర్టులో తన వాదనను విపించుకుండానే, ఆ కేసు నుంచి తనను తప్పించారని ఆరోపించారు. చంద్రబాబును నిర్దోషిగా ప్రకటించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. డబ్బులతో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూల్చడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని అన్నారు. ఓటుకు నోటు కేసులో ముద్దాయిలుగా ఉన్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలకు ఆయా పదవుల్లో కొనసాగే హక్కు లేదన్నారు.

నిందితులెవరనేది న్యాయస్థానమే తేలుస్తుంది

● సెన్సేషన్ కోసం అసత్యాలు ప్రచారం చేస్తే ఉపేక్షించం

● హైకోర్టు సీనియర్ న్యాయవాది జొన్నలగడ్డ దివాకర్

విజయవాడ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఓటుకు నోటు కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, నిందితులు ఎవరనేది న్యాయస్థానమే తేలుస్తుందని హైకోర్టు సీనియర్ న్యాయవాది జొన్నలగడ్డ దివాకర్ తెలిపారు. నగరంలోని శుక్రవారం తన ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. జెరూసలేం ముత్తయ్యను కొంతమంది నాయకులు వెనకుండి ప్రభుత్వంపై బురదజల్లే మాట్లాడిస్తున్నారన్నారు. ముత్తయ్యకు, ఓటుకు నోటు కేసుకు సంబంధం లేదని, గతంలో హైకోర్టు క్వాష్ ఇచ్చిందని దివాకర్ చెప్పారు. ఈ కేసులో ఏ-4 గా ఉన్న ముత్తయ్య పేరును కోర్టు తొలగించిందన్నారు. నాడు తెలంగాణ ప్రభుత్వం అప్పీల్‌పై సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును సమర్థించిందని, ఈ కేసుకు ఆయనకు సంబంధం లేదని కోర్టు కూడా తేల్చిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. గతంలో వైసీపీ నాయకుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి ఓటుకు నోటు కేసు విషయంలో సుప్రీం కోర్టు చీవాట్లు పెట్టిందని, సెన్సేషన్ కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిని ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. దమ్ముంటే వారు కోర్టు ద్వారానే తేల్చుకోవాలని, వాళ్ళ వేసే పిటిషన్‌కు కోర్టు ద్వారానే సమాధానం చెప్తామని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌పై లేని ఆరోపణలు చేస్తున్న వారిపై పరువునష్టం, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పూర్తిస్థాయిలో బీఎస్ఎన్ఎల్ టవర్లు

● నేడు ప్రధాని మోదీ జాతికి అంకితం ● రాష్ట్రంలో 5985 టవర్లు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టబోతోంది. దేశవ్యాప్తంగా నిర్మించిన 4జీ టవర్లను ప్రధాని మోదీ శనివారం జాతికి అంకితం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని బీఎస్ఎన్ఎల్ రాష్ట్ర సర్కిల్ ఏలూరులో ఏర్పాటు చేసింది. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. బీఎస్ఎన్ఎల్ రాష్ట్రంలో 5985 టవర్లను నిర్మించింది. గిరిజన ప్రాంతాల్లో సిగ్నల్స్‌ను మరింత పటిష్టంగా అందజేయడానికి వీలుగా 1232 టవర్లను నిర్మించారు. ఈ టవర్ల డీబీఎన్ (డిజిటల్ భారత్ నిధి)తో నిర్మించింది. దీనివల్ల 2641 మారుమూల గిరిజన గ్రామాలకు నెట్‌వర్క్ సేవలు అందుతాయని బీఎస్ఎన్ఎల్ డీజీఎం శేషాచలం తెలిపారు. 4జీ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, విద్యార్థులు, వ్యాపారులకు ఎంతో వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు.







అన్‌లిమిటెడ్ జోష్!

విజయవాడ ఉత్సవ్ ఐదో రోజు

విజయవాడ కల్చరల్/విజయవాడ సిటీ/ ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అన్‌లిమిటెడ్ జోష్ హద్దే లేని ఆనందం.. అపరిమిత సాంస్కృతికానందం! విజయవాడ ఉత్సవ్ మరింతగా తన్మయ ముద్ర వేస్తోంది. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా పున్నమి, తుమ్మలపల్లికళా క్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాలలో వివిధ నృత్య, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. అంతటితో ప్రజాదరణను చూరగొంటున్నాయి. ఐదో రోజున త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పున్నమి ఘాట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పున్నమిఘాట్‌లో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

పున్నమి ఘాట్ వేదికపై కళల జాతర

విజయవాడ ఉత్సవ్ ఐదో రోజు సాంస్కృతిక వేడుకలు భవానీపురం పున్నమి ఘాట్ వేదికపై అద్భుతంగా సాగాయి. ఆధ్యాత్మికత, సంప్రదాయం, ఆధునికత, భక్తి, వినోదం వంటి ప్రదర్శనలు సాగి పున్నమి ఘాట్‌ను కళల జాతరగా మార్చాయి. నటరాజ కృష్ణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్యాచారిణి కృష్ణవేణి బృందం ప్రదర్శించిన 'కృష్ణవేణీ తరంగం' విజయవాడ వైభవాన్ని చాటింది. ఆధ్యాత్మిక గీతాలతో అభిలాషా పాండా మంత్రముగ్ధం చేసింది. భక్తితత్వాన్ని ప్రతిబింబించే భక్తి గీతాల ద్వారా అభిలాషా పాండా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆధ్యాత్మికత, సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ప్రదర్శనలు విజయవాడ ఉత్సవ్ ప్రత్యేకతను ప్రతిబింబించాయి.



తుమ్మలపల్లి కళాక్షేత్రంలో..

గుంటూరుకు చెందిన ప్రభుత్వ సంగీత పాఠశాల అధ్యాపకుడు విసుకొండ బాబు ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు కట్టిపడేశాయి. జయము జయము లలిత కళాపాణి, నారాయణనాయ, శివపదం వంటి కూచిపూడి నృత్యాంశాలతో పాటు వనారంభం, నర్సపల్లే, దసరా పల్లె గీతాలతో చిన్నారులు చేసిన జానపద నృత్యాలు జనులను ఆకట్టుకున్నాయి. గుంటూరుకు చెందిన లక్ష్మీ శ్రీనివాస బృందం గాన కచేరి రసరమ్యంగా సాగింది. నగరానికి చెందిన గంగారా బ్రదర్స్ బృందం ఆలపించిన జానపద గేయాలు ఉర్రూతలూగించాయి. నాదనకీలు గొలుసు, కేడీపాపు లచ్చన్నది, ఎల్లమాకే ఓ పిల్లా వంటి పాటలతో షైమరపించాయి. నరసరావుపేటకు చెందిన వనపర్తి దుర్గారావు బృందం ప్రదర్శించిన తోలుబొమ్మలాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేక్షకులు ఆసక్తిగా వీక్షించారు. చివరగా శకుని పౌరాణిక నాటకం రక్తి కట్టించింది.



ఘంటసాల సంగీత కళాశాలలో..

రుముకుల తిలకా రారా.. నిన్నెట్టి ముద్దులాడెదరా.. అంటూ నాట్యాచార్య సప్పా శివకుమార్ ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అలరించింది. ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థుల బృంద గాత్రకచేరీ శ్రోతలను ఆనంద డోలికల్లో ముంచెత్తింది. తెనాలికి చెందిన రాంప్రసాద్ బృందం కాళికా వేషాలతో ప్రత్యేక విన్యాసాలు, అమ్మవారి వివిధ రూపాలు, అవతారాలతో చేసిన జానపదాలు జనరంజకం చేశాయి. అమలాపురానికి చెందిన అయ్యప్ప గరగలు నృత్యం పూర్వకాలపు ఆలయ సంప్రదాయాన్ని ఒడిసిపట్టాయి. తలపై ప్రజ్వలించే దీపాలతో బ్యాలెన్స్ చేస్తూ కదులెపల్లు, కర, పాద విన్యాసాలతో చేసిన నృత్యాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. చివర్లో ప్రదర్శించిన తరమెళ్లిపోతుంది నాటిక సందేశాత్మకంగా సాగింది. ఈ నాటికకు కరణం రమేష్ రచనా దర్శకత్వం వహించారు.

ఎంపీ చిన్ని ఎగ్జిబిషన్ ఏర్పాట్ల పరిశీలన

(ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం)

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా ఎగ్జిబిషన్‌ను శనివారం యువరత్న నందమూరి బాలకృష్ణ ప్రారంభిస్తున్నారు. ఏర్పాట్లను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా అన్ని విభాగాలను సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్టాల్స్, విద్యుత్, భద్రత, పార్కింగ్, ప్రజా సౌకర్యాలపై నిర్వాహకుల నుంచి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకున్న ఆయన సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పాటు చేయాలని సూచించారు.


తిలకిస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి దంపతులు, మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యేలు కామినేని, సుజనాచౌదరి, ఎంపీ కేశినేని చిన్ని

పవిత్ర సంగమంలో

కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పవిత్ర సంగమం వేదికగా నిర్వహిస్తున్న విజయనర్తనం కార్యక్రమంలో శుక్రవారం నాట్యాచారిణి పద్మశ్రీ హేమంత్ బృందం శివాష్టకం, దశావతారాలు, కరగం తమిళ సంప్రదాయ ఆలయ నృత్యాలు ప్రదర్శించారు. కూచిపూడి, జానపద నృత్యాలు ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన విమాదవి పవన్‌కుమార్ బృందం 20 మంది విద్యార్థులతో కూచిపూడి నాట్యం చేశారు. హైదరాబాద్‌కు చెందిన దసరి కృష్ణప్రియ నవీన్ బృందం అమ్మవారి జాతరను జానపద రూపంలో ప్రదర్శించారు. బాహుబలి సాంగ్స్, ఊరూ.. పల్లెటూరు.., భారతీ శాంభవి వంటి జానపదాలు నర్తించి నయానందకరం చేశారు. చివరిగా డ్రీం ఆడియో బృందం ఆలపించిన సినీ గీతాలు ఆకట్టుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన, చైర్మన్ చిట్టిబాబు కళాకారులను అభినందించి, జ్ఞాపికలను అందించి సత్కరించారు.

కనకదుర్గానగర్ అమ్మవారి సన్నిధిలో

అమ్మవారి సన్నిధిలో కనకదుర్గ మండపంలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా కళాప్రదర్శనలు సాగాయి. భక్తి విభావరి సంగీత కచేరీలు, కూచిపూడి, భరత నాట్యాలు, జానపద, బుర్రకథలు ప్రదర్శించారు. 500 మంది కళాకారులు పాల్గొని అమ్మవారికి భక్తిపూర్వకంగా తమ కళతో అర్చన చేసి, నీరాజనాలు అర్పించారు. కళాకారులకు అమ్మవారి దర్శనంతో పాటు ప్రసాదాలు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమాన్ని పీఆర్వో గంగాధర్, సైదా పర్యవేక్షించారు.

విజయవాడ ఉత్సవ్‌లో నేటి కార్యక్రమాలు

గొల్లపూడిలో ఎగ్జిబిషన్ ప్రారంభం: శనివారం సాయంత్రం 5 గంటలకు ఎగ్జిబిషన్‌ను సినీ హీరో, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రారంభిస్తారు. 6 గంటలకు సింగర్ సునీల్ లైవ్ మ్యూజిక్

పున్నమిఘాట్‌లో : శాస్త్రీయ నృత్య ప్రదర్శన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు.

తుమ్మలపల్లి కళాక్షేత్రం లో : సాయంత్రం 6 గంటలకు డాక్టర్ లలిత సింధూరి(రాజమహేంద్రవరం) శిష్య బృందం కూచిపూడి నాట్య ప్రదర్శన, 6.30 గంటలకు సంగీత కచేరి, రాత్రి 7 గంటలకు ప్రముఖ నాట్యాచారిణి దేవీ భవానీ బృందం కూచిపూడి నాట్యప్రదర్శన, రాత్రి 7.30 గంటలకు అక్షర హస్యాన్(విశాఖ) మ్యాజిక్ షో, రాత్రి 8 గంటలకు పినాగాయలు (కోనసీమ) వీరనాట్యం ప్రదర్శన, రాత్రి 8.30 గంటలకు ఆనపర్తి భీమన్న బృందం (కాకినాడ) తేలుబొమ్మలాట, రాత్రి 9 గంటలకు సాంఘిక నాటకం ప్రదర్శన

ఘంటసాల ప్రభుత్వ కళాశాలలో : సాయంత్రం 6 గంటలకు వి.ఎస్.ఆర్.కె కళాక్షేత్ర బృందం (హైదరాబాద్) ఆంధ్రనాట్యం, సాయంత్రం 6.30 గంటలకు ఘంటసాల సంగీత, నృత్య ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సంగీత కచేరి, రాత్రి 7 గంటలకు ఉషా మాధవి కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి 7.30 గంటలకు విభూది లవరాజు బృందం(రాజమండ్రి) బుర్రకథ కార్యక్రమం, రాత్రి 8 గంటలకు ఏసుబాబు రావు (కాకినాడ) తేలుబొమ్మలాట, రాత్రి 8.30 గంటలకు శ్రీ వెంకట లక్ష్మీ దుర్గా నాట్యమండలి కళాసేవా సమితి (తెనాలి) పౌరాణిక పద్య నాటకం.

అమరావతి రైతులకు ఈ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు

కలెక్టరేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన పెనమాక (జరీబు, మెట్ట), మల్కాపురం (ప్రత్యామ్నాయ ప్లాట్లు) గ్రామాల రైతులకు శుక్రవారం విజయవాడలోని ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో ఈ-లాటరీ విధానంలో 97 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 41 నివాస ప్లాట్లు కాగా, 36 వాణిజ్య ప్లాట్లు, 20 ప్రత్యామ్నాయ ప్లాట్లు. మొత్తంగా 56 మంది రైతులు, భూ యజమానులకు ఈ-లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సీఆర్‌డీఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ల్యాండ్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ - క్యాపిటల్ సిటీ ఎన్ఎస్‌వీబీ వసంతరాయుడు మాట్లాడుతూ ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించామో వివరించడానికి సిబ్బందిని నియమించారన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏజీ చిన్నికృష్ణ, బి.సాయిశ్రీనివాస నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా, సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంత తమ సమస్యలను, రైతు కూలీలు తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పీజయశ్రీకి అందజేశారు. సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామని నోడల్ అధికారి తెలిపారు. ఫిర్యాదులలో పలు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్షణమే వెంటనే పరిష్కరించాలని సూచించారు.

డ్వాక్రా ఉత్పత్తులకు విజయ మార్కెటింగ్

● కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు


విజయ బ్రాండ్ నూతన ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న చలసాని, దాసరి, అధికారులు

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత డ్వాక్రా మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులను నెప్పు విజయ బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ చేయను న్నట్టు విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. విజయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించటంతో పాటు, దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలబెట్టేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

జంక్షన్‌లో కాకాని కల్యాణ మండపంలో యూనియన్ 35వ సర్వసభ్య సమావేశం చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం చలసాని విలేకరులతో మాట్లాడారు. డ్వాక్రా ఉత్పత్తులను మా రైతింగ్ చేసి ఆ వర్గాల ఆర్థిక సాధికారతను పెంపొందించే దిశగా కృషి చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్టు తెలిపారు. లక్షా యాభై వేల కుటుంబాలకు భరోసాగా నిలిచిన విజయ డెయిరీపై అవినీతి ఆరోపణలు చేస్తూ, యూనియన్ ప్రతిష్టను దిగజార్చడానికి కొంత మంది చేసిన ప్రయత్నాలను కూడా సమావేశం తీవ్రంగా ఖండించినట్టు తెలిపారు. పాడి రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, గిట్టుబాటు ధర నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ, దేశంలోనే ఏకైక అగ్రగామి సంస్థగా విజయ డెయిరీ ఖ్యాతిగడించిందన్నారు. భవిష్యత్తులో వినియోగదారుల మీద భారం పడకుండా పాల సేకరణ ధర రూ.100కు పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. విజయ బ్రాండ్ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. విజయ బ్రాండ్ నూతన ఉ త్పత్తులు కాజుకట్లీ స్వీట్, క్రీం బన్, బన్ మస్కాలను చలసాని మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్రొక్యూర్‌మెంట్ జీఎం పొరిఆశగువేలు, ఆపరేషన్ జీఎం ఎం.లక్ష్మారావు, సేల్స్ జీఎం సీహెచ్. రమేష్, డైరెక్టర్లు, పాల ఉత్పత్తి సంఘాల అధ్యక్షులు, క్లస్టర్ మేనేజర్లు పాల్గొన్నారు. అధిక పాల సేకరణ చేసిన సంఘాల అధ్యక్షులకు ప్రశంసా పత్రాలు చలసాని అందజేశారు.

ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించే పారిశ్రామిక పాలసీ

అసెంబ్లీ వాయిస్

● రాష్ట్రానికి దిగ్గజ ఐటీ సంస్థలు

● ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక పాలసీని భవిష్యత్తుకు బ్లూ ప్రింట్ గా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభివర్ణించారు. నియోజకవర్గానికి రెండు ఎంఎస్ఎంఈలు కేటాయించినందుకు అసెంబ్లీ వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. శాసనసభ సమావేశంలో శుక్రవారం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఏపీలో పరిశ్రమల అభివృద్ధికి అమలు చేస్తున్న వ్యూహం 4.0, పారిశ్రామిక ప్రోత్సాహకాలు బ్రాండ్ ఆంధ్రాను పునరుద్ధరించే విధంగా ఉన్నాయన్నారు.

బ్రాండ్ సీబీఎన్, లోకేష్ బాబు కృషితో దిగ్గజ ఐటీ సంస్థలు టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు రాష్ట్రానికి తరలి వస్తున్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారంతో పాత ధరలకే పరిశ్రమలకు భూములను కేటాయించామని గుర్తు చేశారు. మల్లవల్లి సెజ్‌ను అభివృద్ధి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపట్టామన్నారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో 31% ఎయిర్ ట్రాఫిక్ పెరిగిందని, దానికి అనుగుణంగా విమానాశ్రయ విస్తరణ పనులను వేగంగా చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 15 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో 2024కు ముందు 2800గా ఉన్న ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం 6000కు చేరిందని తెలిపారు. అమరావతి పారిశ్రామికవాడలో పరిపాలన భవనం, 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్, నీటి సౌకర్యం త్వరితగతిన కల్పించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరపనేనిగూడెంలో ఎంఎస్ఎంఈ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2029 నాటికి రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమర్ రాజా బ్యాటరీస్, లులు గ్రూప్, పేజ్ ఇండస్ట్రీస్ లాంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయాయన్నారు. ఆశోక్ లేలాండ్ సంస్థను సైతం వెనక్కి పంపి నిరుద్యోగ శాతాన్ని పెంచారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల పాలసీ ప్రకారం ఏకగవాక్ష అనుమతులు, డీమ్డ్ అప్రూవల్ వంటి సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేసేందుకే జగన్ సర్కార్ జీవోలు

● ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల యజమాన్యాలను చెప్పు చేతల్లో పెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కొన్ని జీవోలను తీసుకొచ్చిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ఏ పీ ఎంఎస్ఎంఈ పాలసీపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ 69 జీవోలో కొన్ని లోపాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని టెండర్లలో లోకల్ ప్రొక్యూర్‌మెంట్ కింద 25 శాతం పర్చేజ్ ప్రిఫరెన్స్ ఇవ్వడం వల్ల ఉపయోగం లేదన్నారు. పెద్ద సంస్థలు టెండర్లలో పాల్గొన్నప్పుడు ఎంఎస్ఎంఈలు పోటీ పడగలిగే పరిస్థితి ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు 25 శాతం ప్రొక్యూర్‌మెంట్ స్థానిక ఎంఎస్ఎంఈలకు ఇవ్వాలన్నారు. స్థానికులకు పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, 25 శాతం బయట రాష్ట్రాల వారిని తీసుకోవాలని గత వైసీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో ఇచ్చిందన్నారు. స్థానికంగా కార్మికుల లభ్యత ఉంటే బయట నుంచి ఉద్యోగులను తెచ్చుకోవాలని ఏ యాజమాన్యం కోరుకోదన్నారు. కేవలం పరిశ్రమల యాజమాన్యాలను చెప్పు చేతల్లో పెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసేందుకు అప్పట్లో జగన్ ప్రభుత్వ ఉద్దేశపూర్వకంగానే ఈ జీవో ఇచ్చిందన్నారు. ఈనిబంధన కింద గత ప్రభుత్వ హయాంలో ఎక్కడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. ఈనిబంధనను తొలగించాలన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. ఆదే దీక్షతో ముందుకు పోతుందన్నారు. ఈ లక్ష్యాలను సాధించాలంటే స్థానికంగా ఉన్న ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 25 శాతం ప్రాధాన్యత ఇచ్చి రేటులో కూడా ఎల్ 1 కంటే 15 శాతం తగ్గించి ఇవ్వాలన్నారు. త ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలని కోరారు.

మసీదు, ఈద్గా స్థలాలకు త్వరగా అనుమతులివ్వాలి

● ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



ఆటోనగర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): విజయవాడలోని టవర్ లైను విస్తరణలో తొలగించనున్న మసీదుకు ప్రత్యామ్నాయ స్థలం, మస్లింల వర్గాల్లో ప్రార్థనల చేసుకునేందుకు ఈద్గా స్థలానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వించాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అసెంబ్లీలో కోరారు. అసెంబ్లీలో శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్యే గద్దె పాల్గొని సంబంధిత మంత్రులకు విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నాల్గో డివిజన్ ఆటోనగర్ పక్కనే ఉన్న హైటెన్షన్ టవర్ లైన్ రోడ్డు వంద అడుగుల విస్తరణ కోసం స్థానికంగా ఉన్న మస్జిద్-ఏ-శౌసర్‌ను మార్చాల్సి వచ్చిందని ఆయన ఆయన తెలిపారు. దీనికి సంబంధించి నగర కార్పొరేషన్ స్థలాన్ని కేటాయిస్తూ తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి నివేదిక పంపారని పేర్కొన్నారు. ముస్లిం లకు ఈద్గాలను కేటాయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని గద్దె గుర్తుచేశారు. పెనమలూరు, ఆటోనగర్, నియోజకవర్గాల పరిధిలోని ముస్లింలకు అనుకూలంగా ఉండే స్థలాన్ని అన్వేషించి ప్రభుత్వాన్ని అనుమతి కోరినట్లు, అందుకు అధికారులు సుముఖత వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. సదరు స్థలాన్ని ఈద్గాకు కేటాయించడానికి, స్థలం పరిరక్షణకు ప్రహరీ నిర్మాణానికి కూడా తగిన అనుమతులు, నిధులు కేటాయించాలని మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్‌ను గద్దె కోరారు. ముస్లింల ధార్మిక అవసరాల కోసం గళమెత్తి తమకు మద్దతు ఇచ్చినందుకు మస్జిద్-ఏ-శౌసర్ అంజ్ ఇస్లామిక్ సెంటర్ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గద్దెకు ధన్యవాదాలు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

నేడు డయల్ యువర్ డీఎం

అవనిగడ్డ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డిపో కార్యాలయం వద్ద డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శనివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాల నిమిత్తం సూచనలు, సలహాలు 99592 25466కు ఫోన్‌లో తెలియజేయాలని ఆయన సూచించారు.

తాళ్లపాలెం ఇన్‌చార్జి కార్యదర్శిగా రాధాకృష్ణ

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల బందరు మండలం తాళ్లపాలెంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫొటోతో ఇన్‌కం సర్టిఫికెట్లు ఇచ్చినందుకు తాళ్లపాలెం-1 సచివాలయ కార్యదర్శి రవిశంకర్, డిజిటల్ అసిస్టెంట్ పి.పెద్దింట్లమ్మను సస్పెండ్ చేశారు. దీంతో మేజర్ పంచాయతీ చిన్నాపురం కార్యదర్శి జె.రాధాకృష్ణను మేజర్ పంచాయతీ తాళ్లపాలేనికి ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమించారు. రాధాకృష్ణ శుక్రవారం రికార్డులు స్వాధీనం చేసుకున్నారు.



కరెన్సీ నోట్ల అలంకరణలో అవనిగడ్డ లంకమ్మ, నాగాయలంక పార్వతీదేవి, మచిలీపట్నం త్రిశక్తి పీఠంలో, అర్తమూరులో అమ్మవార్లు



పెడన పైడమ్మ



ఘంటసాలలో రజకుల రామాలయం వద్ద కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

మహాలక్ష్మీగా జగజ్జనని

అవనిగడ్డ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దసరా మహోత్సవాల్లో భాగంగా 5వ రోజు అమ్మవార్లు ధనలక్ష్మి, మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాజరాజేశ్వరి సహిత రాజశేఖరస్వామి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మీగా దర్శనమిచ్చారు. లంకమ్మ ఆలయం, కంచి కామాక్షమ్మ ఆలయం, 9వ వార్డులోని కనకదుర్గ ఆలయంలో అమ్మవార్లను కరెన్సీ నోట్లతో ధనలక్ష్మీదేవిగా అలంకరించారు. 10 నోటు నుంచి 500 నోటు వరకు వినియోగించి రూ.2,94,000తో రాజరాజేశ్వరీ అమ్మవారిని, రూ.2,50,000తో లంకమ్మ అమ్మవారిని అలంకరించారు. **అవనిగడ్డ రూరల్:** పులిగడ్డలో కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారు ధనలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. **నాగాయలంక:** గణపేశ్వరంలో దుర్గా గణపేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నాగాయలంక కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు కాత్యాయనీదేవిగా, పార్వతీ అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. **మోపిదేవి:** పెదకళ్లేపల్లి దుర్గానాగేశ్వరస్వామి ఆలయం, కొక్కిలిగడ్డ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం, కె.కొత్తపాలెం దుర్గానాగేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. **కోడూరు:** విశ్వనాథపల్లి, మందపాకల, నరసింహాపురం, కోడూరు గ్రామాల్లో అమ్మవార్లు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కోడూరు కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. **గూడూరు:** మల్లవోలు శివాలయం వద్ద అమ్మవారిని గజలక్ష్మీదేవిగా అలంకరించారు. **బంటుమిల్లి:** అర్తమూరులోని రామాలయంలో అమ్మవారు ధనలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్తమూరు శివాలయంలో మహాలక్ష్మీగా, పెదతుమ్మిడిలో లలితా బాలత్రిపుర సుందరిగా, పాశ్చాపురంలో మహాలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. **ఘంటసాల:** సత్రం సెంటర్‌లో సమీపంలోని రజకుల రామాలయం వద్ద శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మెహర్ నృత్యనికేతన్ - చల్లపల్లి వారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. **పెడన:** పెడన పైడమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 2వ వార్డులోని శ్యామలాంబ ఆలయం, బ్రహ్మపురం, వీరభద్రపురంలోని చౌడేశ్వరీ దేవి ఆలయాలలో దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి. **మచిలీపట్నం టౌన్:** దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని ప్రధాన దేవాలయాల్లో అమ్మవారిని కాత్యాయనిగా, గజలక్ష్మిగా అలంకరించారు. రాబర్టుసన్‌పేట రామలింగేశ్వరస్వామి, రంగనాయకస్వామి, కొజ్జిల్లిపేట నాగేశ్వరస్వామి, సర్కిల్‌పేట మల్లేశ్వరస్వామి, బచ్చుపేట భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి, ఈడేపల్లి శక్తిగుడి, కోనేరుసెంటర్ కన్యకా పరమేశ్వరీ దేవి, బుట్టాయిపేట దత్తాశ్రమం, భాస్కరపురం త్రిశక్తిపీఠం, గొడుగుపేట శాంతా మల్లేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. మహిళలు సహస్రనామార్చన పారాయణలు చేశారు. బందరు మండలం గుండుపాలెంలోని దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన జరిపారు. రంగనాయకస్వామి దేవాలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో సహస్రనామ పారాయణలు, కుంకుమార్చనలు జరిపారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నల్లారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మహిళలకు సారెలు, బహుమతులు అందజేశారు. **చల్లపల్లి:** అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు పృథ్వీశ్వర క్షేత్రంలో బాలాత్రిపురసుందరీదేవి, లక్ష్మీపురంలోని దుర్గాపార్వతీసమేత సోమేశ్వరస్వామి ఆలయం, శ్రీబాలాత్రిపుర సుం దరి సహిత లక్ష్మీనాంచారమ్మ ఆలయం, రామానగరం క్లబ్‌రోడ్‌లోని ఉత్సవపందిరి, గ్రామాల్లోని ఆలయాలు, ఉత్సవ పందిళ్లలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని కొత్త కరెన్సీనోట్లతో మహాలక్ష్మీదేవిగా అలంకరించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం

● స్వచ్ఛతాహీసేవ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుంచే నాని పిలుపు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పరిసరాలలు పరిశుభ్రంగా ఉంచుకుందామని, ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గిద్దామని మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బస్టాండ్ సెంటర్‌లో ఆయన రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా అమరావతి కల్చరల్ ఫౌండేషన్ కళాకారులు ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలను తెలుపుతూ బుర్రకథను గానం చేశారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, టీడీపీ నాయకుడు పి.వి.ఫణికుమార్, సిబ్బంది కె. ప్రసాద్, ఎ.మహేశ్వరరావు, కేశవ పాల్గొన్నారు.



చీపుళ్లతో రోడ్లు శుభ్రం చేస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని

పోసినవారిపాలెంలో..

గూడూరు: పోసినవారిపాలెంలో డ్రై డే-డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు మల్లవోలు పీహెచ్‌సీ సిబ్బంది అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది హెచ్‌వీ సరళ, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, సీహెచ్‌వో శోభన, ఏఎన్ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గ్రామీణ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ సూచించారు. బందరు మండలం కానూరులో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, దాస్, దివి మహేష్, బొమ్మిడి ఏడుకొండలు, పీతా రాము, బొలిశెట్టి నాని, ఈమన సత్యనారాయణ, చిన్నా, నరసింహారావు పాల్గొన్నారు.



కానూరు వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ

మండల పరిషత్ కార్యాలయంలో..

మచిలీపట్నం టౌన్: మండల పరిషత్ కార్యాలయంలో ఉచిత వైద్య సేవా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎండీవో వెంకటేష్ ప్రారంభించారు. శానిటేషన్ కార్యక్రమాలు పూర్తయిన వెంటనే పారిశుధ్య కార్మికులు సబ్బుతో చేతులు కడుక్కోవాలని, కొబ్బరినూనె శరీరానికి రాసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండీవో బాలకృష్ణారావు, కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. 40 మంది క్లాప్ మిత్రలకు శానిటేషన్ కిట్లు, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను అందచేశారు.

210 మందికి వైద్య పరీక్షలు

నాగాయలంక, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): టి.కొత్తపాలెం గ్రామంలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 210 మందికి వైద్యుడు షేక్ రియాజ్, వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, సర్పంచ్ బండ్రెడ్డి శివపార్వతి, కార్యదర్శి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ టాయిలెట్ ఏర్పాటు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నగర పాలక సంస్థ అధికారులు మొబైల్ టాయిలెట్‌ను ఏర్పాటు చేశారు. తహసీల్దార్, ట్రెజరీ, అంగన్వాడీ కార్యాలయాలు, రూరల్ పోలీస్‌స్టేషన్, జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, సబ్‌జైలు ఇలా వివిధ కార్యాలయాలకు ఈ ప్రాంతంలో ప్రజలు వచ్చి వెళుతుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంత్రి కొల్లు రవీంద్ర సూచనల మేరకు కమిషనర్ శుక్రవారం మొబైల్ టాయిలెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పి.వి. ఫణికుమార్‌తో పాటు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

గూడూరు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గూడూరు పశువుల ఆస్పత్రి వద్ద రూ.30 లక్షలతో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను శుక్రవారం డీసీ చైర్మన్ పోతన స్వామి పరిశీలించారు. నిర్మాణ పనులపై పలు సూచనలు చేశారు. కూటమి నాయకులు ఎస్ఏ బేగ్, పోతన రామోజీ, వార్డు సభ్యులు లింగం విజయకుమార్, బాసంశెట్టి విజయ్, పంచాయతీ ఈవో భాస్కరరావు పాల్గొన్నారు.

శాంతించు కృష్ణమ్మా!

అవనిగడ్డ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద ఉధృతి పెరిగిన నేపథ్యంలో పాత ఎడ్లంక వాసులు కృష్ణమ్మ శాంతించమ్మా అంటూ ప్రత్యేక పూజలు చేశారు. నది ఒడ్డున అమ్మవారికి గాజులు, పసుపుకుంకుమ, సారె సమర్పించారు. ప్రతీ ఏడాది కృష్ణానదికి వస్తున్న వరదల కారణంగా తమ గృహాలు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని, పాలకులు ఎడ్లంకను పరిరక్షిస్తామని హామీ ఇస్తున్నా కార్యరూపం దాల్చటం లేదని, తమ గ్రామాన్ని పరిరక్షించాలని వేడుకొన్నారు.



కృష్ణమ్మకు పసుపుకుంకుమ, సారె సమర్పిస్తున్న మహిళలు

చౌడును తట్టుకునే వరి రకం ఎంసీఎం 103

కోడూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చౌడును తట్టుకునే వరి రకం ఎంసీఎం 103 అని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. సుధారాణి అన్నారు. శుక్రవారం విశ్వనాథపల్లి గ్రామంలో సాగు చేస్తున్న ఎంసీఎం 103 వరి పైరును కేవీకే శాస్త్రవేత్తలు సందర్శించారు. వరి మొక్కల సాంద్రత, ఎత్తు, పిలకలను పరిశీలించారు. రైతుల అనుభవాలను నమోదు చేశారు. శాస్త్రవేత్తలు రేవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



'ఎంసీఎం 103' సాగుచేస్తున్న పొలాన్ని పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తల బృందం

పీఎం స్వానిధి రుణాలు సద్వినియోగం చేసుకోండి

పెడన, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వానిధి లోక్ కల్యాణ్ పథకం ద్వారా వీధి వ్యాపారులకు రూ.15 వేల నుంచి 50 వేల వరకు రుణాలు మంజూరు చేస్తారని, సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో పీఎం స్వానిధి లోక్ కల్యాణ్ పథకంపై వీధి వ్యాపారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీధి వ్యాపారులు మెప్మా కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే అక్టోబరు 15లోగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తారని మెప్మా సీఎంఎం కె.ఎస్.ఆనంద్‌బాబు తెలిపారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ రవీంద్ర, సప్తగిరి బ్యాంకు మేనేజర్ జయలక్ష్మి, స్టేట్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శంకరరావు, బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గాయత్రి, మెప్మా సీవోలు స్వాతి పద్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ సిబ్బంది వైద్య సేవలందించారు.

నాగాయితిప్ప పీఏసీఎస్ సీఈవో మృతి

మోపిదేవి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): నాగాయితిప్ప పీఏసీఎస్ సీఈవో భోగాది లంకేశ్వరరావు(52) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. లంకేశ్వరరావు మృతదేహాన్ని జనసేన నేత మండలి వెంకట్రామ్, పీఏసీఎస్ చైర్మన్ బల్ల సీతారామ ప్రసాద్, మండలంలోని ఆయా గ్రామాల పీఏసీఎస్ సీఈవోలు, మోపిదేవి కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ సల్మా సుల్తానా, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు సందర్శించి నివాళుర్పించారు. తక్షణ సాయంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూ.15 వేలు నగదును ఆయన కుటుంబసభ్యులకు చైర్మన్ సీతారామప్రసాద్ అందించారు.



భోగాది లంకేశ్వరరావు(ఫైల్)

ముగిసిన ఉచిత నేత్ర వైద్యశిబిరం

ఘంటసాల, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రవాస భారతీయులు సూరపనేని శ్రీనివాస్ - నాగప్రియ దంపతుల ఆర్థిక సహకారంతో శంకర నేత్రాలయం చెన్నై ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుంచి 26వ తేదీ వరకు తాడేపల్లిలోని మలయాళ పెద్దాశ్రమంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరం శుక్రవారంతో ముగిసింది. డాక్టర్ అలెక్స్, డాక్టర్ ఓవియా ఆధ్వర్యంలో 635 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 118 మందికి నేత్ర శస్త్రచికిత్సలు చేశారు. మరో 111 మందిని చెన్నైలోని శంకర నేత్రాలయకు నేత్ర పరీక్షలు నిమిత్తం వెళ్లాలని సూచించారు. నేత్ర శస్త్ర చికిత్సలు జరిపిన రోగులకు కళ్లజోళ్లు అందజేశారు. వచ్చే నెల 23, 24 తేదీల్లో ఆపరేషన్లు చేయించుకున్న వారిని పరీక్షించి తెల్ల కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని వైద్యులు తెలిపారు. ఆశ్రమ కన్వీనర్ కోదండ రామయ్య, టీడీపీ నేత ప రుచూరి సుభాష్‌చంద్రబోస్, సూరపనేని వెంకట్రావు, కొత్తపల్లి పీఏసీఎస్ అధ్యక్షు డు గొర్రెపాటి సురేష్, యార్లగడ్డ వీరభద్రరావు, మొవ్వ శ్రీరామ్మూర్తి పర్యవేక్షించారు.

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన

పెడన, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): సవరించిన జీఎస్టీపై వ్యాపారులకు తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోల్ ఎస్‌యూ భానుప్రసాద్ శుక్రవారం అవగాహన కల్పించారు. వాసవీ ప్రార్థనా మందిరంలో కిరాణా, వస్త్ర వ్యాపారులతో ఆయన సదస్సు నిర్వహించారు. సదస్సుకు పట్టణ వర్తక వాణిజ్య మండలి అధ్యక్షుడు బొలిశెట్టి బాలరాజు నేతృత్వం వహించారు.



వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న తూనికలు, కొలతలు శాఖ అధికారి భానుప్రసాద్

పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

అవనిగడ్డ రూరల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నాయని, పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు డీఆర్పీ సుధీర్ బాబు సూచించారు. అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో మరియకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీఆర్పీ మాట్లాడారు. శానిటేషన్, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు భావదేవరపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

నాగాయలంక, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భావదేవరపల్లి మండల పరిషత్ పాఠశాల వద్ద ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ తెలిపారు. పశుపోషకులు వినియోగించుకోవాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	117, 125, 136
చికెన్ విత్ స్కిన్	222
చికెన్ స్కిన్‌లెస్	232



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 550

సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా సేవలందించాలి

పామర్రు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా పంచాయతి కార్యదర్శులు తమ సేవలందించాలని ఎంపీడీవో కె.జ్యోతి అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండురోజులపాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమం ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సుస్థిరాభివృద్ధి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమన్వయంతోనే సాధ్యమని భావించేలా అవగాహన ప్రజల్లో తీసుకు రావాలని కోరారు. అన్నిగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో జ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అశోక్‌కుమార్

జీఎస్టీపై అవగాహన తప్పనిసరి

పామర్రు, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): పంచాయతీల అభివృద్ధికి సంబంధిత వస్తువుల కొనుగోలు విషయంలో జీఎస్టీ పన్ను చెల్లింపుల విధానం పట్ల పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా అవగాహన కలిగి యుండాలని ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శులకు జీఎస్టీ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో కె.జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ బి.రంగారావు, ఎంపీడీవో జ్యోతి, పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ భారతి

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

గుడివాడ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి కృషి చేస్తుందని మోటూరు డాక్టర్ సి.చుపక్ తేజ అన్నారు. శుక్రవారం గుంటాకోడూరులో స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటానికి ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సర్పంచ్ అంగడాల భారతి, ఎంపీటీసీ రామాంజనేయులు, గుంటాకోడూరు సహకార సంఘం మాజీ అధ్యక్షుడు వీర్రాజు, పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డోకిపర్రు లోని పొనగంటి గూడెంలో మహిళలకు ఆరోగ్య వైద్యపరీక్షలు కౌతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యబృందంచే నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంబిచారు. టీడీపీ డోకిపర్రు అధ్యక్షుడు శివప్రసాద్ ఎంపీడీవో ఇమ్రాన్, రమణ, సర్పంచ్ జి.జ్యోతి, పాల్గొన్నారు..



గుడివాడలో..



గుడివాడ రూరల్‌లో..



కూచిపూడిలో..



పామర్రులో..



పెదపారుపూడిలో..

మహాలక్ష్మీదేవీ నమోస్తుతే..



తోట్లవల్లూరులో..

దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన శుక్రవారం పలు దేవాలయాల్లోని అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

గుడివాడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి) : స్థానిక భీమేశ్వరస్వామి దేవస్థానంలో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు గజలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ చిన్నా, భక్తులు పాల్గొన్నారు.

గౌరీశంకరస్వామి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధర్మకర్తల కమిటీ చైర్మన్ నెరుసు బోసు, పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల కమిటీ చైర్మన్ అంగడాల సతీష్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు పాల్గొన్నారు.

స్థానిక నీలామహల్ రోడ్డులో వేంచేసియున్న విజయదుర్గ అమ్మ వారి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గంగు శిరీషా, ధర్మకర్తల కమిటీ చైర్మన్ హరిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్: చిన ఎరుకపాడులో వేంచేసి ఉన్న అష్టలక్ష్మీ ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మీదేవిగా అలంకరించారు. అమ్మవారికి రూ.500, రూ.200, రూ.100 నోట్లతో తోరణాలు అలంకరణ చేశారు. ఆలయ చైర్మన్ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావులు అమ్మవారిని చక్కగా అలంకరించారు.

కూచిపూడి : చినముత్తేవి అన్నపూర్ణా సమేత సోమేశ్వరస్వామి, కూచిపూడి బాలాత్రిపుర సుందరి దేవి, మొవ్వ భీమేశ్వరస్వామివారి ఆలయాలతోపాటు అయ్యంకి, నిడుమోలు, భట్లపెనుమర్రు, పెడసనగల్లు, మొవ్వపాలెం, వేములమడ, కొండవరం, పెదముత్తేవి తదితర గ్రామాల్లో విశేష పూజలు నిర్వహించారు. కళాకారులు కూచిపూడి నాట్యాంశాలు ప్రదర్శించి అమ్మవారికి నాట్య నీరాజనాలు అర్పించారు. వేదాంతం రాధేశ్యామ్ కళాకారులను సత్కరించి అభినందించారు.

పెదపారుపూడి : పెదపారుపూడిలోని బీసీ వాడలోని అమ్మవారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పామర్రు : పామర్రులోని గంగా పార్వతీ సమేత సోమేశ్వరస్వామిదేవస్థానం (శివాలయం)లో లలితా త్రిపుర సుందరీదేవిగాను, కరుమారి అంకమ్మతల్లి దేవస్థానంలో మహాలక్ష్మీదేవిగాను, వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో అన్నపూర్ణదేవి అలంకారంలో శుక్రవారం అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.

నందివాడ : దసరా నవరాత్రులలో భాగంగా మండలంలోని పోలుకొండ, లక్ష్మీనరసింహపురం, తుమ్మలపల్లి, కుదరవల్లి, నందివాడ, జనార్ధనపురం, తమిరిశ పలు గ్రామాల్లో శుక్రవారం ధనలక్ష్మీ అవతారంలో పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు కనకదుర్గమ్మకాలనీ వద్ద అంకమ్మ విగ్రహానికి శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలను బహూకరించి అలంకరించారు. భ్రమరాంభ చెన్నమల్లిఖార్జునస్వామి దేవస్థానంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సిరిసంపదలు ఇచ్చే మహాలక్ష్మీని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



రవి,వాణి దంపతులను సత్కరిస్తున్న వెంకట విష్ణుమోహన్‌రావు, ఈవో కొండలరావు

గుడ్లవల్లేరు : వేమవరం కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు గజలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో అమ్మవారికి సహస్రనామార్చన, గజలక్ష్మీ మూలమంత్ర హవనం నిర్వహించారు. సాయంత్రం సాయంకాలార్చన, అమ్మవారికి ఊంజల సేవ, పంచహారతులు నిర్వహించారు. పూజాకార్యక్రమాల్లో గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, వాణి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈవో కొండలరావు, చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహనరావు, వెంకటరావు, చాపరాల సుధాకర్, రంగబాబు, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

పోషకాహారం తప్పనిసరి

పెదపారుపూడి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు మండల శాఖ సూపర్‌వైజర్ అరుణ కుమారి పేర్కొన్నారు. అప్పికట్ల గ్రామంలో పోషకాహార మాసోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు గర్భం దాల్చినప్పటి నుంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కూచిపూడి : కాజ, కోసూరు గ్రామాల్లో 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,700 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై కె.ఎన్.విశ్వనాథ్ తెలిపారు.

లోక్ కల్యాణ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

● మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు

గుడివాడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి) : చిరువ్యాపారులు లోక్ కల్యాణ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం లోక్ కల్యాణ్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0 పథకానికి సంబంధించి పీఎం స్వామి లబ్ధిదారులకు గతంలో రుణం మంజూరై గ్రౌండ్ కానీ వారు, బ్యాంకులో రుణ దరఖాస్తు ఉండి రుణ మంజూరు కానీవారు, బ్యాంకు నుండి తిరస్కరించబడిన దరఖాస్తుదారులు, కొత్తగా 2.0 పథకం ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరువ్యాపారులు పీఎం స్వామి ద్వారా మొదటి విడతగా రూ.15వేలు, రెండవ విడతగా రూ.20వేలు నుంచి రూ.25వేలు, మూడో విడతగా రూ.50వేలు వరకు రుణాలను అందిస్తారన్నారు. తీసుకున్న రుణాన్ని సక్రమంగా వినియోగించుకుని కుటుంబాల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం లబ్ధిదారులకు యూపీఐ పత్రాలను అందజేశారు. మున్సిపల్ ఏసీపీ ఏసుబాబు, మెప్మా ఏవో జగదీష్, సీఎంఎం బసవేశ్వరరావు, ఇండియన్ బ్యాంకు మేనేజర్ పృథ్వీరాజ్, యూపీఐ మేనేజర్ దుర్గాప్రసాద్, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా సీవోలు, ఆర్‌పీలు, టీఎల్‌ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.



యూపీఐ పత్రాలను అందజేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు

ఒరిగిన విద్యుత్ స్తంభం .. తప్పని కష్టాలు

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ 11 కేవీ ప్రధాన విద్యుత్ సరఫరా లైన్‌లు లూజ్‌స్పన్ కారణంగా వీధిలైట్లు పలుమార్లు కాలిపోతూ గ్రామంలో చిమ్మచీకట్లకు కారణం అవుతున్నాయి. గుడ్లవల్లేరులోని డిగ్రీ కళాశాల రహదారి, ఇంజనీరింగ్ కళాశాల రహదారి వెంకబడి కొన్ని రోజులుగా మూడు సార్లు పంచాయతీ వీధి లైట్లు కాలిపోయాయి. దానికి కారణం డిగ్రీ కళాశాల రోడ్డులో 11 కేవీ లైన్ వీధిదీపాల లైనుకు గాలికి తగలడం వల్ల ఎల్‌ఈడీ వీధిదీపాలు కాలిపోతున్నాయని పంచాయతీ ఎలక్ట్రీషన్ నాగరాజు ఆరోపిస్తున్నాడు. ఇప్పటికీ ఈ లైన్‌లో మూడు సార్లు లైట్‌లు కాలిపోయాయని ఆయన చెప్పాడు. అలానే ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డులో హైస్కూల్ వద్ద విద్యుత్ మైన్ లైన్ స్తంబం వరిగిపోయి వీదిదీపాల లైన్ తెగిపోయి అటువైపు వీధి దీపాలు వెలిగించేందుకు అవారంతరం ఏర్పడిందని చెప్పాడు. విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చినా స్తంభాన్ని సరిచేయడంలేదని ఆయన ఆరోపించారు. ఒరిగిపోయిన స్తంభాన్ని నిలబెడితే కానీ ఆప్రాంతంలో వీధి దీపాలు వెలిగించలేమని ఆ ప్రాంతంలో రాత్రి పూట ట్యూషన్ విద్యార్థులు ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని తల్లితండ్రులు పంచాయతీలో ఫిర్యాదులు చేస్తూ తమను నిందిస్తున్నారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు.



పక్కకు ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం

పారిశుధ్య సిబ్బందికి వైద్యపరీక్షలు

పెదపారుపూడి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో బాగంగా శుక్రవారం పెదపారుపూడి మండలంలోని 52 మంది పారిశుధ్య సిబ్బందికి ,కాంట్రాక్టు ఉద్యోగులకు గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వివిధ రకాల వైద్య పరీక్షలు చేశామని పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ తెలిపారు. పారిశుధ్య కార్మికులకు సంబంధించి ఆరోగ్య పరిరక్షణ చర్యల్లో భాగంగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ప్రమాద బీమా చేయించటానికి చర్యలు తీసుకోనున్నామన్నారు. కార్మికులకు దుస్తులు, రేడియం జాకెట్లు, షూస్, గ్లౌస్, మెడికల్ కిట్లు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కోటయ్య, సాగర రాణి, చైతన్య శ్రీనివాస్, నరేష్, దయామణి, టివి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఈశ్వరి కుమారి, పుల్లారావు, కృష్ణవేణి, విజయ కుమార్, నాగమణి, బాబూ రాజేంద్ర ప్రసాద్, కిరణ్ కుమార్, హకల్య, లావణ్య, సుబ్రహ్మణ్యం, పారిశుద్య, వీధిదీపాల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య సిబ్బందిని పరీక్షిస్తున్న వైద్యులు

శ్రమదానంతో గోతులకు మరమ్మతులు

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) :గుడ్లవల్లేరు- మామిడికోళ్ల ప్రధాన రహదారి మామిడికోళ్ల గ్రామస్థులు శ్రమదానం చేసి రహదారి గుంతలను సరిచేసుకొన్నారు. ఈ రహదారి గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. రహదారి పెద్దపెద్ద గోతులు ఏర్పడి వర్షాలకు నీళ్ళతో నిండిపోయి ప్రయాణికుల ప్రమాదాలకు కారణం అవుతున్న నేపథ్యంలో గ్రామస్థులు అందరూ కలసి మాజీసర్పంచ్ తోట మల్లిఖార్జునరావు,గ్రామ వైస్‌ప్రెసిడెంట్ తోట రాధికల నేతృత్వంలో శ్రమదానం నిర్వహించారు. గుంతలకు దారులు తీసి నీటిని మళ్లించి గుంతలను వాహనాలు నడిచేందుకు వీలుగా సరిచేసుకొన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొలిచిన పిచ్చిమొక్కలు రహదారిపైకి వాలిన తుమ్మ రెమ్మలను తొలగించారు. గత దశాబ్దకాలంగా ఎంతమంది ప్రజాప్రతినిధులకు చెప్పినా రహదారి నిర్మాణానికి ముందుకు రావడంలేదని శ్రమదానంలో పాల్గొన్న గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



మామిడికోళ్ల రహదారిని శ్రమదానంతో సరిచేసుకొంటున్న గ్రామస్థులు

చికిత్స పొందుతూ మృతి

తోట్లవల్లూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భార్యతో వివాదాల నేపథ్యంలో తోట్లవల్లూరుకు చెందిన కుక్కల మణికంఠ(25) ఈ నెల 1వ తేదీన కలుపుమందు సేవించాడు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడని ఎస్సై సీహెచ్ అవినాష్ తెలిపారు. ఏడాదిన్నర క్రితం మౌనికను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. కొద్దిరోజులుగా మణికంఠ తన భార్యతో కలహాలు మొదలయ్యాయి. ఏడాది క్రితం పురుగులమందు సేవించగా మణికంఠ కోలుకున్నాడు. 174 సెక్షన్ కింద కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రతే ముఖ్యం

గుడివాడ రూరల్: పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ పిడిగే దీప్తి పేర్కొన్నారు. స్థానిక సిద్దాంతం, బొమ్ములూరు గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి జ్వరాలు ఉన్నా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ప్రతీ ఇంటికి తిరిగి నిల్వ పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకుండా చూడాలని ముఖ్యంగా టైర్లు, కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ ఉంటే టైపాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

చోరగుడిలో పొలంబడి

పమిడిముక్కల : రైతు సేవాకేంద్రాల్లో రైతులు పంట నమోదు తప్పనిసరిగా నమోదుచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గణేశ్‌రెడ్డి అన్నారు చోరగుడిలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించి, వివిధ పంటల సాగుకు సంబంధించి రైతులకు పలు రకాల సూచనలు చేశారు.

మెగా డీఎస్సీలో మెరిసిన ఆణిముత్యాలు

పామర్రు,సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో పామర్రుకు చెందిన ముగ్గురు ఆణి ముత్యాలుగా మెరిశారు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానే ఇంట్లోనే పుస్తకాలను చదువుతూ ముగ్గురు ఉద్యోగాలు సాధించారు.

పామర్రుకు చెందిన గ్యాస్ వెల్డర్ సత్యనారాయణ భార్య రేణుకా దేవి డీఎస్సీలో 82ర్యాంకుతో పాఠశాల సహాయకురాలుగా (సోషల్ టీచర్)గా కొలువుదీరింది. ఈ మేరకు అమరావతి సచివాలయ ఆవరణలో నిర్వహించిన ఉపాధ్యాయ నియమకా పత్రాన్ని సీఎం చంద్రబాబు సమక్షంలో అందుకుంది.



లారీ డ్రైవర్ మోర్ల కృష్ణారావు, పద్మావతి దంపతుల కూమార్తై శ్రీలేఖ తల్లిదండ్రుల ప్రోత్సహంతో డీఎస్సీలో 108ర్యాంకుతో ఉత్తీర్ణులై ఉపాధ్యాయురాలి నియామక ఉత్వర్వులు అందుకున్నారు. తల్లిదండ్రులు ముగ్గురు సంతానం కాగా పెద్దతమ్ముడు బిఎస్ఎఫ్‌లో దేశానికి సేవలందిస్తుండుగా, చిన్నతమ్ముడు ప్రస్తుతం బీటెక్ పూర్తిచేసినట్లు చెప్పారు.

మరో ఆణిముత్యంగా నిలిచిన వినుకొండ కనకదుర్గ తన తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలుకాగా వారిలో మొదటి సంతానంగా జన్మించిన కనకదుర్గ ను కష్టపడి బీఈడీ చదివించింది. వివాహ అనంతరం 2018లొజరిగిన డీఎస్సీలో స్వల్పంలో ర్యాంకు కొల్పోయిన కనకదుర్గ నిరుత్సహ పడకుండానే ప్రయత్నించింది. ఓప్రవేటు కోచింగ్ తీసుకుంటున్న సమయంలో చిన్నారుల ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెట్టడంతో కోచింగ్ నుంచి తిరిగివచ్చి స్వయంగా ఇంటి వద్దనే చదువుకుంటూ డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా గణిత విభాగంలో జిల్లాలోనే నాల్గోర్యాంకు సాధించింది. వీరికి ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి సాధించిన ఉపాధ్యాయ వృత్తికి వన్నే తెచ్చే విధంగా సమాజానికి మంచి పౌరులను అందించే భాద్యతలను తీసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.





రేణుకాదేవిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా



మాట్లాడుతున్న బాధితుడు మురళీకృష్ణ

మద్యం తాగొద్దన్నందుకే దాడి

గుడివాడ, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి) : ధియేటర్‌లో మద్యం తాగొద్దని చెప్పినందుకే తనపై హత్యాయత్నానికి ప్రయత్నించారని చిరంజీవి యువత గుడివాడ పట్టణ అధ్యక్షుడు, జనసేన నాయకులు మేక మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక రైల్వే కమ్యూనిటీ హాల్ సమీపంలో గల తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలోని జీ3 సిందూర ధియేటర్‌లో బుధవారం రాత్రి 10గంటల సమయంలో పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా బెనిఫిట్ షోకు తాను వెళ్ళానన్నారు. ధియేటర్‌లోపల తన సీటు పక్కన కోన కేశవ్, పంచకర్ల మహేష్, మరికొంత మంది వ్యక్తులు మద్యాన్ని సేవించడం మంచి పద్ధతి కాదని చెప్పానన్నారు. సినిమా షో ముగిసిన తరువాత ధియేటర్‌లో వారు తనపై దాడి చేశారన్నారు. దాడికి పాల్పడిన వారిపై సెక్షన్‌లు 341, 323, 506ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్సై పి.గౌతమ్‌కుమార్ తెలిపారు.